www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -255 శనివారం 20 డిసెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# 41మంది మావోయిస్టుల లొంగుబాటు

**డిజిపి శివధర్ ఎదుట లొంగిన నక్సల్స్**
**లొంగిన వారిలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి**
**కామారెడ్డికి చెందిన వ్యక్తిగా గుర్తింపు**



హైదరాబాద్, **డిసెంబర్ 19ప్రజావినికిడి**
నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులుమిగతా 2లో...

# ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు

**సరదాగా ముచ్చటించుకున్న సభ్యులు**
**హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్**
**ప్రధాని విదేశీ పర్యటనపై ప్రియాంక ఆరా**



న్యూఢిల్లీ, **డిసెంబర్ 19ప్రజావినికిడి**
పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య ముగిసాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తనమిగతా 2లో...



## భారత్‌తో సంబంధాల కోసం.. డిఫెన్స్ పాలసీపై ట్రంప్ సంతకం

- డిఫెన్స్ పాలసీలో కీలక అంశాలు
- డిఫెన్స్ రంగంలో భారత్‌తో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం
- స్వేచ్ఛాయుత, బహిరంగ ఇండో-పసిఫిక్ ప్రాంత ఉమ్మడి లక్ష్యాల సాధన
- చైనాతో జరుగుతున్న వ్యూహాత్మక పోటీలో ఆధిపత్యం పొందడం




# ఉద్యోగ అభ్యర్థులు నిజాయతీకి ప్రాధాన్యత ఇవ్వాలి

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**హైదరాబాద్‌లో పీఎస్‌సీ ఛైర్మన్ల జాతీయ సదస్సును ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము**
**నైపుణ్యం లేకపోయినా శిక్షణతో మెరుగుపరచవచ్చు, నిజాయతీ లోపిస్తే కష్టమని వ్యాఖ్యలు**
**అణగారిన వర్గాలకు సేవ చేయాలనే దృక్పథం అభ్యర్థుల్లో ఉండాలని సూచన**




హైదరాబాద్, **డిసెంబర్ 19ప్రజావినికిడి**
ప్రభుత్వ ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేసేటప్పుడు వారి నిజాయతీ, సమగ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉద్బోధించారు. ఈ రెండు లక్షణాలు అత్యంత కీలకమని, వీటి విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని ఆమె స్పష్టం చేశారు.మిగతా 2లో...

# ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

**74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం**
**రెండేళ్ల ప్రజావాణి వార్షికోత్సవంలో భట్టి**



హైదరాబాద్,**డిసెంబర్ 19ప్రజావినికిడి** ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకోసం తామంతా అహరహం శ్రమిస్తున్నామని అన్నారు. అలాగే సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ వార్షికోత్సవానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు

**తిరుపతి,భీమవరంలకు తొలి రెండు స్థానాలు**

అమరావతి **డిసెంబర్ 19ప్రజావినికిడి**
ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు-2025 లను కూటమి సర్కార్ ప్రకటించింది. తిరుపతి మున్సిపాలిటీకి గోల్డ్ అవార్డు, భీమవరం మున్సిపాలిటీకి సిల్వర్ అవార్డులు దక్కాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీలకు ఈ అవార్డులు ప్రకటించగా..మిగతా 2లో...

# ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

**9మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చ**
**సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై పవన్ ఆరా**



అమరావతి,**డిసెంబర్ 19ప్రజావినికిడి**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తమ పార్టీ ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో భాగంగా తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చలు జరిపారు. మిగతా 2లో...

# ఎంపిటిసి,జడ్పీటిసిలకు ప్రిపేర్ కండి

## పంచాయితీలకు సెలవ్.. పెట్టండి

**గులాబీ జెండాను హత్తుకున్న ప్రజలు**
**ఇక అన్ని ఎన్నికల్లో మనమే గెలవాలి**
**గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటీఆర్**

రాజన్నసిరిసిల్ల,**డిసెంబర్ 19ప్రజావినికిడి**
పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం సులభం కానీ.. పంచాయతీ ఎన్నికల్లో గెలవడం కష్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదని.. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సమావేశమైన కేటీఆర్.. వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



## ఏపీ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ లో మార్పు...

- నాలుగు పరీక్షలకు కొత్త తేదీలు
- హోలీ, రంజాన్ పండుగల నేపథ్యంలో తేదీల సవరణ
- మార్చి 3, 20 తేదీల్లో జరగాల్సిన పరీక్షలు వాయిదా
- కొత్త టైం టేబుల్‌ను విడుదల




2లో.




2లో.

## భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శ్రీశైలం పర్యటన.

# 41మంది మావోయిస్టుల లొంగుబాటు

(మొదటి పేజి తరువాయి)

స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం.. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్-ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు
తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు కూడా ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు. నక్సలిజాన్ని రూపుమాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు.. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థాయి లీడర్లు.. కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. తెలంగాణ పోలీసుల మేజర్ ఆపరేషన్ సక్సెస్ తో మావోయిస్ట్ పార్టీ కి మరో ఎదురు దెబ్బ తగిలినట్లైంది.

## ఉద్యోగ అభ్యర్థుల నిజాయతీకి
# అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి






(మొదటి పేజి తరువాయి)

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైన రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల (పీఎస్‌సీ) చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ఆమె ప్రారంభించి కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, "అభ్యర్థులలో నైపుణ్యాలు లేదా సామర్థ్యాలు తక్కువగా ఉంటే, వాటిని శిక్షణ కార్యక్రమాలు, ఇతర వ్యూహాల ద్వారా మెరుగుపరచవచ్చు. కానీ, సమగ్రత, నిజాయతీ లోపిస్తే మాత్రం పరిపాలనలో అధిగమించలేని పెను సవాళ్లు ఎదురవుతాయి. అందుకే నియామక ప్రక్రియలో చిత్తశుద్ధికి కమిషన్లు పెద్దపీట వేయాలి" అని అన్నారు. ప్రభుత్వ సేవకులుగా బాధ్యతలు చేపట్టాలనుకునే యువతకు సమాజంలోని అట్టడుగు వర్గాలు, బలహీన వర్గాల కోసం పనిచేయాలనే తపన ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

### మహిళల పట్ల సున్నితత్వం అవసరం

ప్రభుత్వ పాలనలో మహిళల అవసరాలు, ఆకాంక్షల పట్ల సివిల్ సర్వెంట్లు మరింత సున్నితంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి నొక్కి చెప్పారు. "పబ్లిక్ సర్వీస్ కమిషన్లు అభ్యర్థులలో జెండర్ సెన్సిటైజేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుడే ప్రభుత్వ పథకాలు, సేవలు మహిళలకు మరింత సమర్థవంతంగా చేరతాయి" అని ఆమె వివరించారు. నిష్పాక్షికత, కొనసాగింపు, స్థిరత్వం వంటి కీలక లక్షణాలను ప్రభుత్వ పాలనకు అందించేది 'శాశ్వత కార్యనిర్వాహక వర్గం' అని, ఈ వర్గాన్ని ఎంపిక చేసే బాధ్యత పీఎస్‌సీలదేనని ఆమె గుర్తుచేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలలో ప్రజోపయోగ విధానాలు సక్రమంగా అమలు కావాలంటే ఈ అధికారుల సమగ్రత, సున్నితత్వం, సామర్థ్యం చాలా ముఖ్యమని తెలిపారు.

### 'వికసిత భారత్' లక్ష్య సాధనలో కీలక పాత్ర

మారుతున్న సాంకేతిక సవాళ్లను ముందుగానే ఊహించి, నియామక ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయతను బలోపేతం చేయడంపై కమిషన్లు ద ృష్టి సారించాలని రాష్ట్రపతి సూచించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివ ృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా, విభిన్న సంస్క ృతులకు నిలయంగా ఉన్న భారతదేశానికి అన్ని స్థాయిలలో సమర్థవంతమైన పరిపాలన వ్యవస్థలు అవసరమని ఆమె పేర్కొన్నారు. "త్వరలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని దేశం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించే దిశగా మనం పయనిస్తున్నాం. ఈ లక్ష్యాల సాధనలో పీఎస్‌సీలు ఎంపిక చేసే అధికారుల పాత్ర అత్యంత కీలకం" అని అన్నారు.
ఈ సదస్సులో తెలంగాణ గవర్నర్ జిషు? దేవ్ వర్మ, యూజీసీ చైర్మన్ వినీర్ జోషి తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది నిమిత్తం హైదరాబాద్ లో ఉండడం తెలిసిందే.

## భారత్‌తో సంబంధాల కోసం..
# డిఫెన్స్ పాలసీపై ట్రంప్ సంతకం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 19ప్రజావినికిడి**
భారత్‌తో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలనే లక్ష్యంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలకమైన వార్షిక రక్షణ విధాన బిల్లుపై (డిఫెన్స్ పాలసీ) సంతకం చేశారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనాతో కొనసాగుతున్న వ్యూహాత్మక పోటీలో ఆధిపత్యం సాధించడానికి క్వాడ్ కూటమి ద్వారా భారత్‌తో సంబంధాలను విస్త ృతం చేయాలని అమెరికా భావిస్తోంది.
ట్రంప్ సంతకం చేసిన ది నేషనల్ డిఫెన్స్ ఆథరైజేషన్ యాక్ట్-2026లో భారత్?తో రక్షణ రంగంలో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం, క్వాడ్ కూటమి ద్వారా స్వేచ్ఛాయుతమైన, బహిరంగ ఇండో-పసిఫిక్ ప్రాంత లక్ష్యాలను సాధించడం, చైనా నుంచి ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొని అమెరికా ప్రయోజనాలను పరిరక్షించడం వంటి అంశాలు ఉన్నాయి.
ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, దేశీయంగా, విదేశాల నుంచి వచ్చే బెదిరింపుల నుంచి దేశాన్ని కాపాడటానికి, రక్షణ పారిశ్రామిక రంగ పునాదులను బలోపేతం చేయడానికి ఈ చట్టం ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. భారత్‌తో రక్షణ రంగంలో మరింత సహకారం ద్వారానే ఇండో-పసిఫిక్ రీజియన్ లో చైనాపై ఆధిపత్యం సాధ్యమవుతుందని ఆయన అన్నారు.
ఈ బిల్లు అమలులోకి వస్తే ఇరు దేశాల మధ్య సంయుక్త సైనిక విన్యాసాలు, రక్షణ వాణిజ్యం, విపత్తుల సమయంలో మానవతా సహాయం, సముద్ర భద్రత వంటి అంశాల్లో సహకారం వంటి ప్రయోజనాలు ఉండనున్నాయి.

# ఎంపిటిసి,జడ్పీటిసిలకు ప్రిపేర్ కండి

(మొదటి పేజి తరువాయి)

గ్రామ పంచాయతీ ఎన్నికలు అయిపోయాయి కాబట్టి.. పగలు, పంచాయితీలో పక్కనబెట్టి కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండాను గుండెలను హత్తుకున్నారని కేటీఆర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల రెండు వైపులా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే నిలబడ్డారని తెలిపారు. త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీకి, మండల పరిషత్‌కు అనుసంధానకర్త ఎంపీటీసీ అని కేటీఆర్ తెలిపారు. అలాగే జిల్లా పరిషత్‌కు, మండల పరిషత్‌కు సమన్వయకర్త జడ్పీటీసీ అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలతో పంచాయితీలు పక్కనపెట్టాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పల్లెపల్లెనా డంపింగ్ యార్డులు, ప్రగతి వనాలు ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పల్లెలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు. సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందరూ కలిసి కాంగ్రెస్‌పై కొట్లాడాలన్నారు. గులాబీ గెలుపును చూసి కాంగ్రెస్ పరేషన్ అయితోందని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులు కూడా ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలన్నారు. పాత తరం నాయకులు, కొత్త తరాన్ని కలుపుకుంటూ ముందుకుపోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటికప్పుడు మాటలు మారుస్తున్నారని కేటీఆర్ అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మొదట 66 శాతం సర్పంచ్ స్థానాలు గెలిచామని చెప్పారని తెలిపారు. వెంటనే మాటమార్చి స్థానిక ఎన్నికలతో పార్టీకి సంబంధం లేదంటున్నాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి లాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారని తెలిపారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని విమర్శించారు. గడ్డిపోచలాంటి పదవి కోసం చూరుకు గబ్బిలాల్లా వేలాడుతున్నారని ఎద్దేవా చేశారు. గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ ప్రభంజనమే అందుకు నిదర్శనమని చెప్పారు. సర్పంచ్ అయినా ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని అన్నారు. ప్రతిపైసా ప్రజల కోసమే ఖర్చు పెట్టాలని సూచించారు. ఐదు అంచెల్లో ప్రభుత్వాన్ని ఎలా నడపాలో అంబేద్కర్ రాజ్యాంగంలో చెప్పారని గుర్తుచేశారు. కేంద్రం పైసలు
ఇయ్యకున్నా.. రాష్ట్ర నిధులు ఉంటాయని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని పేర్కొన్నారు. దాన్ని ఆపే హక్కు ఎమ్మెల్యేలకు లేదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఉండదని స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

(మొదటి పేజి తరువాయి)

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో వన్ టూ వన్ సమావేశం ప్రారంభమైంది. ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలపై పవన్ కల్యాణ్ సమీక్షించారు. అలాగే నియోజకవర్గాల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, వాటి పరిష్కార మార్గాలపై ఎమ్మెల్యేలతో సుదీర్ఘంగా చర్చించారు. అదేవిధంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, కార్యకర్తలతో సమన్వయం వంటి అంశాలపై కూడా డిప్యూటీ సీఎం ఎమ్మెల్యేల నుంచి వివరాలు సేకరించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా చేరేలా ఎమ్మెల్యేలు కృషి చేయాలని సూచించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీ కృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్‌లతో పవన్ కల్యాణ్ వన్ టూ వన్ సమావేశాలు
నిర్వహించారు. ఈ సమావేశాల ద్వారా ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి, పాలనలో వేగం పెంచడం, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు

(మొదటి పేజి తరువాయి)

నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతావరణంలో సరదా ముచ్చట్లతో సభ్యులంతా సందడిగా గడిపారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు. విపక్షం తరపున ప్రాతినిధ్యం వహించారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించారట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు. సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేత సుప్రియా సులే, సీపీఐ నేత డి.రాజా కూడా సమావేశం లో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీలను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి. విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్, ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయ పడ్డారని, స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

# మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు

(మొదటి పేజి తరువాయి)

తిరుపతి మొదటిస్థానం, భీమవరం మున్సిపాలిటీ రెండో స్థానం సొంతం చేసుకున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్‌లో విద్యుత్ వినియోగం, ఆదా చేయడంలో కృషి చేసిన మున్సిపాలిటీలకు ఈ అవార్డులు లభించాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు-2025లోనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్తా చాటింది. గ్రూప్ -11 విభాగంలో మొదటి స్థానంలో నిలిచి అవార్డు కైవసం చేసుకుంది. వరసగా నాలుగో ఏడాది సైతం జాతీయ ఇంధన సంరక్షణ అవార్డును సాధించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సహా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్తు రంగంలో ఏపీ సాధిస్తున్న పురోగతి, విద్యుత్తు ఆదాలో రాష్ట్రం సాధించిన విజయాల్లో సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి, విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారం ఎంతో ఉందని ఈ సందర్భంగా ఆయన కీర్తించారు. కాగా, జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం సందర్భంగా గత ఆదివారం నాడు ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ అవార్డును రాష్ట్రం తరఫున ఎస్పీడీసీఎల్ సీఎండీ ఎల్.శివశంకర్ అందుకున్నారు. తాజాగా ఏపీ ప్రభుత్వం ప్రకటించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం విజయవాడలో శనివారం నాడు జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆయా మున్సిపల్ కమిషనర్లు అవార్డులు అందుకోనున్నారు.

# ఏపీ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ లో మార్పు...

**అమరావతి,డిసెంబర్ 19ప్రజావినికిడి**
ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు జరిగాయి. హెూలీ, రంజాన్ పండుగల దృష్ట్యా కొన్ని పరీక్షల తేదీలను సవరిస్తూ ఇంటర్ బోర్డు శుక్రవారం కొత్త టైం టేబుల్‌ను విడుదల చేసింది. ఈ మార్పుల ప్రకారం మొత్తం నాలుగు పరీక్షల తేదీలు మారాయి. వివరాల్లోకి వెళితే, 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి మార్చి 3న (హెూలీ) జరగాల్సిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం మ్యాథమెటిక్స్ పేపర్-2ఏ, సివిక్స్ పేపర్-2 పరీక్షలను మార్చి 4వ తేదీకి వాయిదా వేశారు. అదేవిధంగా, మార్చి 20న (రంజాన్) నిర్వహించాల్సిన ప్రథమ సంవత్సరం అడ్మినిస్ట్రేషన్ పేపర్-1, లాజిక్ పేపర్-1 పరీక్షలను మార్చి 21కి మార్చారు. మిగిలిన పరీక్షలన్నీ గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే యథాతథంగా జరుగుతాయని బోర్డు అధికారులు స్పష్టం చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 24 నుంచి మార్చి 23 వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి.
ప్రభుత్వం ప్రకటించిన 2026 సెలవుల జాబితాను అనుసరించి ఈ మార్పులు చేసినట్లు బోర్డు తెలిపింది. సవరించిన టైం టేబుల్‌ను విద్యార్థులు ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవాలని, దానికి అనుగుణంగా పరీక్షలకు సిద్ధం కావాలని అధికారులు సూచించారు.

# ప్రజావాణితో సమస్యలకు పరిస్కారం

(మొదటి పేజి తరువాయి)

ఈ కార్యక్రమంలో పలువురు లబ్దిదారుల తమ అనుభవాల పంచుకున్నారు. అంకితభావంతో సేవలు అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన విపక్షం ఎన్ని విమర్శలు చేసినా.. తాము మరింత ముందుకు వెళ్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణి విజయవంతం చేసిన చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్‌కు భట్టి అభినందనలు తెలిపారు.

## భారత ఎన్నికల ప్రధాన కమిషనర్
# జ్ఞానేష్ కుమార్ శ్రీశైలం పర్యటన

**నంద్యాలడిసెంబర్ 19ప్రజావినికిడి :**భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ శుక్రవారం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దర్శనార్థం శ్రీశైలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీశైలంలోని భ్రమరాంబ అతిథి గృహంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ, శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వారి దర్శనం చేసుకోవడం తనకు, తన కుటుంబానికి లభించిన గొప్ప అదృష్టమని తెలిపారు. పరమశివుని మరియు అమ్మవారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. శ్రీశైల దేవస్థానంలో శివశక్తుల దర్శనం తనకు, తన కుటుంబానికి మరపురాని అనుభూతిగా నిలుస్తుందని పేర్కొన్నారు. చివరగా "జై భారత్%ౌ% జై హింద్%ౌ%" అని నినాదం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం 20 డిసెంబర్ 2025

# నాలుగు కాళ్ళ కోడిపిల్ల

**ప్రజావినికిడి,(వాజేడు):డిసెంబర్ 20,**మండలంలోని గుమ్మడిదొడ్డి గ్రామం లో గజ్జల కృష్ణ ఇంట్లో నాలుగు కాళ్ళ కోడిపిల్లా పుట్టింది చూడటానికి ముచ్చటగా ఉంది ఇది తెలుసుకున్న చుట్టుపక్కల జనాలు చూడనానికి వస్తున్నారు.కొత్తగా ఉండటంతో ఆశ్చర్యం గా చూసి వెళుతున్నారు.



# శంషాబాద్ ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించాలని సంతకాల సేకరణ

**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 19:** శంషాబాద్ ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించాలని అఖిలపక్ష నాయకులు సంతకాల సెకరణ నిర్వహించారు. వ్యాపారులు,విద్యా సంస్థలు,విద్యార్థి సంఘాలు, ప్రజాప్రతినిధులు, స్వఛ్ఛదంగా ముందుకు వచ్చి సంతకాలు చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీ లో ఏడు గ్రామాలను కలుపి ఒకేసారి జిహెచ్ఎంసి లో విలీనం చేయడం సంతోషమే కానీ, శంషాబాద్ మున్సిపాలిటీని తీసుకెళ్ళి చార్మినార్ జోన్ లో కలపడాని శంషాబాద్ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గతంలో శంషాబాద్ ను జిల్లాగా చెయ్యాలని ఉద్యమం చేస్తే అప్పటి ప్రభుత్వం కంట్లో కారం నోట్లో బెల్లంలా మొసగించిందని విద్యార్థి సంఘం నాయకుడు ప్రణయ్ అన్నారు.శంషాబాద్ ను ప్రత్యేక జోన్‌గా చెయ్యాలని స్థానిక బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొనమొల్ల శ్రీనివాస్ అన్నారు. శంషాబాద్ ప్రత్యేక జోన్ చెయ్యడంతో పాటు నాలుగు డివిజన్ లు ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం పునరాలోచించాలని అయన తెలిపారు. కేవలం నాయకులకే కాదు యావత్ శంషాబాద్ మొత్తం శంషాబాద్ ను చార్మినార్ జోన్‌లో కలపడాని వ్యతిరేకిస్తుందని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాచమల్ల జయసింహ తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లో శంషాబాద్ ను చార్మినార్ జోన్‌లో కలపడానికి వీల్లేదని ఒకవేళ చార్మినార్ జోన్‌లో శంషాబాద్ ను కలిపితే ఉద్యమాన్ని ఉధృతం




చేస్తామని హెచ్చరించారు.చిన్న చిన్న గ్రామాలను శంషాబాద్ మున్సిపాలిటీలో కలిపి శంషాబాద్ ను చార్మినార్ జోన్‌లో చేస్తామంటే శంషాబాద్ ప్రజలకు అన్యాయం చేయడమేనని విద్యాసంస్థల చైర్మన్ దేవరంపల్లి బుచ్చిరెడ్డి అన్నారు.శంషాబాద్ కు ప్రపంచ స్థాయిలో గుర్తింపు ఉంది కాబట్టి శంషాబాద్ ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. శంషాబాద్ ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. దాదాపు ఏడు గ్రామాలను శంషాబాద్ మున్సిపాలిటీలో విలీనం చేస్తున్నామని చెప్పి వెనువెంటనే జిహెచ్ఎంసిలో కలపడం దారుణమైన చర్య అని విద్యార్థి నాయకుడు జిల్లా ఆనంద్ అన్నారు. ఏలాంటి అభివృద్ధి చెందిని గ్రామాలను మున్సిపాలిటీ లో కలిపి జిహెచ్ఎంసిగా ప్రకటించి మళ్ళీ దాని చార్మినార్ జోన్ లో కలపడం ఎంతవరకు సమంజసం అని ఆనంద్ ప్రశ్నించారు. శంషాబాద్ ను చార్మినార్ జోన్‌లో కలపడాని వెనక్కి తీసుకుని శంషాబాద్ ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పార్టీలకు అతీతంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జయసింహ, పరమేశ్వరి నరేందర్, చిన్నదండు రాజేందర్, భాస్కర్,పవిత్ర సాగర్, రాచమల్ల వర్ధన్,గుంటి చరణ్,మనీష్, మురళి,పాండు, మద్దిలేటి మాదిగ, పవన్ గౌడ్,రమేష్, నర్రగిరి,బొబ్బిలి హనుమంత్,శివ తదితరులు పాల్గొన్నారు.

## నర్ఖూడ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఆధార్ అప్డేట్ సెంటర్ ను సందర్శించిన ఏం.ఈ.ఓ లక్ష్మణ్ నాయక్



**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 19**:నర్ఖూడ జిల్లా పరిషత్ స్కూల్ లొ కొత్తగా ఏర్పాటు చేసిన ఆధార్ అప్డేట్ సెంటర్ ను శుక్రవారం నాడు మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ సందర్శించారు.ఈ సెంటర్లో పనితీరు ఎలా జరుగుతుంది.ఎలా చేస్తున్నారు వాళ్ళు ఈ స్టేజిలో అనే విషయాలను నిర్వాకుడిని అడగగా శుక్రవారం 21 మంది విద్యార్థుల వివరాలను ఆధార్ అప్డేట్ చేసినట్టు ఆపరేటర్ దేవేందర్ ఎం.ఇ.ఒకు తెలిపారు.ఈ పాఠశాలలోని అందరు విద్యార్థులు తమ ఆధార్ కార్డులను అప్డేట్ చేయాలని ఆయన సూచించారు. ముందుకు సాగుతుంది మీరు సూచించినట్టపాఠశాల వివిధ తరగతుల విద్యార్థులందరి ఆధార్ కార్డులను అప్డేట్ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.బాలస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలుసుకున్న కేశంపేట సర్పంచ్ బోజ్జం శ్రీశైలం

## బొజ్జం శ్రీశైలం తదితర వార్డు సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే శంకర్





**ప్రజావినికిడి,(కేశంపేట్):**కేశంపేట గ్రామపంచాయతీ అభివృద్ధి బాధ్యత తనదని గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ బొజ్జం శ్రీశైలం తదితర వార్డు సభ్యులు శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ సర్పంచ్ శ్రీశైలం తదితర వార్డు సభ్యులను అభినందించి వారిని శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రభుత్వ సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను పంచాయతీ ద్వారా చేపట్టేందుకు నిధులను తగినంతగా కేటాయిస్తామని స్పష్టం చేశారు.గ్రామాల్లో ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఉండాలని ఆ తర్వాత అందరూ కలిసికట్టుగా పనిచేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో ఐక్యత ద్వారానే అనేక అభివృద్ధిని సాధించవచ్చు అని ఆయన సూచించారు. గెలిచిన ప్రజాప్రతినిధులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా గ్రామ స్వరాజ్యాన్ని కాపాడేందుకు గ్రామపంచాయతీలను పటిష్టం చేసేందుకు కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

# ఆర్ఎంసి అక్రమ ప్లాంట్ నిర్మాణం

## చంద్రాయన గూడ పెరి అర్బన్ జోన్ లో నిర్మాణం.. రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఫిర్యాదు..

## నందిగామ తాసిల్దార్ కార్యాలయంలో సైతం ఫిర్యాదు.. పట్టించుకోని అధికారులు చురుకుగా సాగుతున్న ఆర్ఎంసి నిర్మాణ పనులు..

## వ్యవసాయ భూములు,ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ప్రభుత్వానికి "చల్లా కీర్తి రెడ్డి" అభ్యర్థన..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

పట్టణ కేంద్రానికి అలాగే గ్రామీణ ప్రాంతాలకు మధ్యలో ఉండే పరివర్తన ప్రాంతంలో ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా నిర్మిస్తున్న ఓ ఆర్ఎంసి ప్లాంట్ నిర్మాణంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.పెరి అర్బన్ జోన్ పరిధిలోకి వచ్చే ఇలాంటి ముఖ్యమైన ప్రాంతాల్లో అసలు ఆర్ఎంసి ప్లాంట్ ఎలా ఏర్పాటు చేస్తారని బాధితులు ప్రశ్నిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండలం చాంద్రాయణగుడ గ్రామ శివారులో పెరి అర్బన్ జోన్ పరిధిలో నిబంధనలకు వ్యతిరేకంగా ఆర్ఎంసి ప్లాంటును ఏర్పాటు చేస్తుండడం పై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు.చంద్రయన గూడలో చల్లా కీర్తి రెడ్డి (ప్రొడ్యూసర్ కీర్తిశేషులు దుష్యంత్ రెడ్డి సతీమణి) శుక్రవారం మీడియా ముందు ఆర్ఎంసి ప్లాంట్ అక్రమ నిర్మాణంపై పలు వివరాలు అందించారు. చంద్రాయన గూడ గ్రామ శివారులోని సర్వే నంబర్ 1431/ఎఎ లో సుమారు 6 ఎకరాల 26 గుంటల భూమి వ్యవసాయ క్షేత్రం తమది ఉందని చంద్రాయన గూడ గ్రామానికి ఆనుకొని ఉన్న ఈ క్షేత్రం వెనకాలే పెరి అర్బన్ జోన్ లో గుట్టు చప్పుడు కాకుండా ఆర్ఎంసి ప్లాంటును సుదర్శన్ రెడ్డి (సర్వే నంబర్ 1435) అనే వ్యక్తి స్థలం లీజుకు ఇచ్చారని ఇది పూర్తిగా వ్యవసాయ భూములకు ఎంతమాత్రం క్షేమం కాదని తెలిపారు. ముఖ్యంగా చాంద్రాయణ గుడా గ్రామంతో పాటు పక్కనే పురవిదా వెంచర్ ఉందని భవిష్యత్తులో ఈ ప్లాంట్





ద్వారా అనేక వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు.ఈ ప్లాంట్ ఏర్పాటు అయితే గ్రామ ప్రజలతో పాటు తమ వ్యవసాయ క్షేత్రంలో కూడా పంటలకు విఘాతం కలుగుతుందని, వ్యవసాయ ప్రయోజనాలు దెబ్బతింటాయని

అదేవిధంగా దుమ్ము ధూళి వాతావరణ కాలుష్యం అదేవిధంగా నీటి కాలుష్యం జరుగుతుందని బాధితులు పేర్కొంటున్నారు. రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారికి, అదేవిధంగా నందిగామ మండల తహాసిల్దార్ కు ఆర్ఎంసి ప్లాంట్ నిలుపుదల కోసం ఈనెల 16వ తేదీన ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగు చూసింది.

### వ్యవసాయ ప్రయోజనాలు కాపాడండి-చల్లా కీర్తి రెడ్డి

పెరి అర్బన్ జోన్ లో ఉన్న భూములలో నిబంధనలకు వ్యతిరేకంగా ప్రభుత్వ ఆదేశాలు భేఖాతారు చేస్తూ ఆర్ఎంసి ప్లాంటును అక్రమంగా నిర్మిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని చల్లా కీర్తిరెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు.ఈ ప్లాంట్ వల్ల భవిష్యత్తులో అనేక వాతావరణ కాలుష్యాలు ఏర్పడి వ్యవసాయ ప్రయోజనాలు దెబ్బ తినడమే కాకుండా దుమ్ము ధూళితో పాటు భూగర్భ జలాలు కూడా దెబ్బతింటాయని ఆమె మీడియా ముందు వాపోయారు. అదేవిధంగా ప్రజలు నివసిస్తున్న నివాసాల మధ్య ఇలాంటి ఆర్ఎంసి ప్లాంటులు ఏర్పాటు సురక్షితం కాదని ఆమె తెలిపారు. ఈ ప్లాంట్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి ఇక్కడి నుండి ప్లాంటును ఎత్తివేయాలని లేకపోతే న్యాయపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆమె హెచ్చరించారు.




### ఇది దారుణం :న్యాయవాది జంగయ్య యాదవ్

పెరి అర్బన్ జోన్ లో నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మిస్తున్న ఆర్ఎంసి ప్లాంటును వెంటనే ఎత్తివేయాలని లేకపోతే దీనిపై న్యాయపరంగా చట్ట పరంగా చర్యలు వెదురుపాల్సి ఉంటుందని బాధితుల తరపు న్యాయవాది ఈ జంగయ్య యాదవ్ హెచ్చరించారు. సుదర్శన్ రెడ్డి అనే వ్యక్తి ఆయన భూమిని ఇతరులకు లీజుగా ఇచ్చారని సదరు భూమిలో అక్రమంగా ఆర్ఎంసి ప్లాంట్ నిర్మాణం అవుతుందని ఇది చట్ట వ్యతిరేకమని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని ఆయన తెలిపారు.సంబంధిత అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.పెరి అర్బన్ జోన్ లో సి.ఎల్.యు (చేంజ్ ల్యాండ్ యూస్) ఉండాలని కానీ ఎలాంటి అనుమతులు పరిమితులు లేకుండానే అక్రమంగా ప్లాంట్ నిర్మిస్తున్నారని ఇది నిషిద్ధమని బాధితుల ఫిర్యాదులు పట్టించుకోకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి వారితో పాటు అధికారులపై కూడా ఉన్నతాధికారుల ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు.ఈ విషయాన్ని అధికారులతో పాటు నియోజక వర్గ ప్రజాప్రతినిధి కూడా ఫిర్యాదు చేసినట్లు గుర్తు చేశారు.



# హిందూ ముస్లిం భాయ్ భాయ్..

## మతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములకు సేవ.. -యువ నాయకుడిని సత్కరించిన అయ్యప్ప స్వాములు..

## మొగలిగిద్ద మాజీ వార్డు సభ్యుడు, యువ నాయకుడు తబ్రేజ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు భిక్ష..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
హిందూ..ముస్లిం.. క్రిస్టియన్..మతం ఏదైనా తన మతాన్ని తల్లిలా భావించాలి.. అదేవిధంగా పరమతాన్ని ప్రాణ నేస్తం లా గౌరవించాలి.. జాతిపిత మహాత్మా గాంధీ చెప్పిన ఈ మాటలను అక్షర సత్యాలుగా మారుస్తూ అయ్యప్ప స్వాములకు అన్న వితరణ కార్యక్రమాన్ని చేపడుతూ ముస్లిం యువకులు కొత్త మార్గంలో పయనిస్తున్నారు.అదే మార్గంలో ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు, యువ నాయకులు తబ్రేజ్ ఒక అడుగు ముందుకు వేశాడు. గ్రామంలో అయ్యప్ప స్వాములకు అన్న వితరణ బిక్ష కార్యక్రమాన్ని చేపట్టి పరమతం పట్ల తనకున్న గౌరవాన్ని చాటాడు.ఈ సందరరేగా పూజా



కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, మతం ఏదైనా దైవం ఒక్కటేనని..ఏ దైవం అయినా మనుషులంతా ఒక్కటిగా కలిసి ఉండాలని కోరుకుంటుందని అన్నారు.ప్రతి ఒక్కరు తన మతాన్ని ఆచరిస్తూ, పరమతాన్ని గౌరవిస్తూ ముందుకు సాగితే ఎలాంటి వివాదాలు ఉండవని స్పష్టం చేశారు.మతాలకు అతీతంగా ఇతను చేసిన సేవా



కార్యక్రమాలు గ్రామస్తుల ప్రశంసలు అందుకుంటున్నాయి. అయ్యప్ప స్వాములతో పాటు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కు ధన్యవాదాలు

## రైతు కాలనీ చౌరస్తాలో రోడ్డుకు అడ్డంగా ఉన్న స్తంభం తొలగింపు

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఏళ్ల తరబడి రోడ్డుకు మధ్యలో అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఎట్టకేలకు తొలగించడమే కాకుండా ప్రజలకు ప్రయాణ వెసులుబాటు కలిగించే విధంగా సౌకర్యాన్ని కల్పించి అదేవిధంగా ఆ ప్రాంతంలో ఉన్న మిగతా సమస్య గల స్తంభాలను కూడా తొలగించి పెద్ద ఎత్తున మరమత్తు పనులు చేపట్టారు.విద్యుత్ శాఖ అధికారులు.. స్థానికుడు కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ ఖదీర్ విద్యుత్ సమస్య పట్ల స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు విన్నవించగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటనే స్పందించి ఏళ్ల తరబడి ఉన్న సమస్యను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు.విద్యుత్ శాఖ డీఈ శ్యాంసుందర్ రెడ్డి, ఏఈ వినోద్ గౌడ్ తదితర విద్యుత్ సిబ్బంది శుక్రవారం రైతు కాలనీ చౌరస్తాలోని అడ్డంగా ఉన్న స్తంభాన్ని తొలగించేందుకు చర్యలు చేపట్టారు.ఈ స్థలంతో పాటు



రోడ్డుకు మరికొన్నిచోట్ల ఇలాగే అడ్డంగా ఉన్న స్తంభాలను అన్నింటిని విద్యుత్ శాఖ అధికారులు తొలగించారు. ఉదయం పనులు ప్రారంభించి సాయంత్రం దాకా ఈ పనులు చేపట్టి స్థానిక ప్రజల మన్ననలను పొందారు.ఈ సందరరేగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్,సయ్యద్ ఖదీర్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం, మహబూబ్ తదితరులు ఈ పనులను స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు.ప్రజల వెసులుబాటు కోసం విద్యుత్ శాఖ సిబ్బంది నిర్విరామంగా పనిచేసి సమస్యను పరిష్కరించినందుకు మార్కెట్ కమిటీ



వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ ఎమ్మెల్యే శంకర్ తదితర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న ఇలాంటి సమస్యలను పరిష్కరించినందుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**ప్రజావినికిడి, (శంషాబాద్):**రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో గల మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్స్ %డ% జూనియర్ కాలశాల లో అండర్ 14,17,19 రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ యొక్క క్రీడా పోటీలు 4 రోజులపాటు నిర్వహిస్తామని క్రీడాధికారులు తెలిపారు. తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి ఈ యొక్క క్రీడా పోటీలో పాల్గొనడానికి విద్యార్థినిలు వచ్చారు. రంగా రెడ్డి శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో ముమ్మారంగ ఏర్పాట్లు చేయడం జరిగింది. మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ రెసిడెన్షియల్ సెక్రెటరీ ఈ శ్రీధర్ పాల్గొన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ సందరరేగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థినిలు చదువులోనే కాకుండా క్రీడా పోటీలలో కూడా చాకచక్యం చాటాలని చదువులో కూడా ప్రగతిభ చాటాలని చెప్పారు.పాలమాకుల గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కళాశాలలో ఒక మంచి స్థానాన్ని సాధించింది అన్నారు.అలాగే ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలను కాలేజీలను మనం చూస్తున్నట్లయితే ప్రైవేట్ కాలేజీ లతో సమానంగా ఏమాత్రం తగ్గకుండా పోటీ పడుతున్నాయని గతంలో మనం చూసుకున్నట్లయితే ఇలా ఉండేది కాదు అని ప్రభుత్వ పాఠశాలలలో కాలేజీలలో మార్పు వచ్చిందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. అలాగే మధ్యాహ్న భోజనానికి నాణ్యతమైన సన్నబియ్యాన్ని అందజేస్తున్నామని ఇలాగే ఇంకెన్నో వసతులను విద్యార్థుల భవిష్యత్తును మార్చడానికి ప్రభుత్వం నుండి అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా తెలంగాణను విద్య పరంగా ఉన్నత స్థానంలోకి తీసుకెళ్లాలని తపిస్తున్నారని చెప్పారు. చదువుకుంటేనే పేదరికం అనేది చెరిగిపోతుందని చదువే ఒక మనిషిని ఉన్నత స్థానంలో నిలబెట్టగలదని చెప్పారు.ప్రభుత్వం కూడా విద్యాలయాల అభివృద్ధికి ఎన్నో నిధులను కేటాయిస్తుంది,ఆ యొక్క నిధులను సక్రమంగా చేర్చే బాధ్యత అధికారులదేనని అన్నారు. విద్యారంగంలో ఎలాంటి పొరపాట్లు జరిగిన అధికారులు అన్యాయానికి పాల్పడిన ఊరుకునేది లేదని అన్నారు. నూతనంగా ఎన్నికైన పాలమాకుల నూతన సర్పంచ్ కే.కోటేశ్వర్ గౌడ్,పాలమాకుల గ్రామంలోని రెసిడెన్షియల్ కళాశాలని అభివృద్ధి పాదంలో నడపాలని చెప్పారు.ఎలాంటి ఇబ్బందులు ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని చెప్పారు.పాలమాకుల నూతన గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన కె కోటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలోనూ అలాగే పాఠశాలల అభివృద్ధిలోనూ విద్యాపరంగా అన్నింటిని అభివృద్ధి పాదంలో నడిపిస్తానని ప్రతి ఒక్కరు చదువుకోవాలని అలాగే క్రీడలలో కూడా ముందడుగులో ఉండాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, ఐ.ఎఫ్.ఎస్ సెక్రెటరీ బి. సైదులు,తిరుపతి, ఉప సర్పంచ్ గూడెపు కుమార్,ప్రభాకర్, ఫక్రుద్దీన్,సురేష్ బాబు,విట్టల్,దశరథ్, సత్తయ్య,పాశం ఆంజనేయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో కొందుర్గ్ యువ నాయకుడు కావాలి శరత్ కుమార్

## తన సొంత డబ్బులతో 5వ వార్డులో కొత్త బోరు

**ప్రజావినికిడి ,(షాద్ నగర్):**
షాద్ నగర్ నియోజకవర్గంలోనీ కొందుర్గు గ్రామం 5వ వార్డులో బోరు మోటారు పాడైపోయింది అని తెలిసిన వెంటనే తన సొంత డబ్బులతో దగ్గర ఉండి కొత్త బోరు మోటారు వేయించిన కొందుర్గ్ యువ నాయకుడు కావాలి (జగమొల్ల) శరత్ కుమార్.. కాలనీ వాసులు శరత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.కొందుర్గ్ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలకు అందుబాటులో ఉండి నావంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి నరేష్,భాస్కర్,శివాజీ, రాము భాయ్,జీవన్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన సర్పంచ్ కు యాదవ్ సంఘం ఘన సన్మానం



**ప్రజావినికిడి,(వాజేడు):డిసెంబర్ 20,**పేరూరు గ్రామ పంచాయితీ నూతన సర్పంచ్ గొడ్డే సరోజినీ దేవి,కుమారుడు వార్డ్ మెంబర్ శరత్ ను యాదవ్ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సాలువతో సత్కరించి, ది గ్రేట్ లీడర్ లెజెండ్ అని ప్రేమ్ కట్టించిన ఫోటో అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, జీవన్,శశి, నరసింహారావు,చందు,శేఖర్,శ్రీకాంత్, శోభన్,కిచ్చాలు,నర్సింహులు,శ్రీను,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేట నూతన సర్పంచ్,వార్డు సభ్యులకు సన్మానం

## సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

## అభివృద్ధికి సహకరిస్తాన్న ఎమ్మెల్సి నవీన్ రెడ్డి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** కేశంపేట మండల కేంద్రంలో నుండి నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ బొజ్జల శ్రీశైలం మరియు వార్డు సభ్యులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన కార్యాలయంలో సన్మానించారు.ఈ సందరరేగా కేశంపేట సర్పంచ్ మరియు వార్డు సభ్యులు తమ గ్రామ అభివృద్ధి కొరకు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,కేశంపేట గ్రామ అభివృద్ధికి తనవంతుగా సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తాననినూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పోమాల్ పల్లి సర్పంచ్ భూపాల్ రెడ్డి,వార్డు మెంబెర్స్ మంచు కృష?య్య,దశరథ్,సతీష్,ప్రవీణ్ రెడ్డి,నాగేష్ రామచంద్ర నాగేష్ విజయ్ శీను మహేష్,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల ఎల్ఓసి లబ్ధిదారునికి అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



ప్రజావినికిడి,(షాద్ నగర్):రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం ఇన్ముల్ నార్వ గ్రామానికి చెందిన కేతావత్ విష్ణు అనారోగ్య సమస్యతో బాధపడుతూ, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఆర్థిక సాయం కోరగా మెరుగైన వైద్యం కొరకు తన సిపారసు ద్వారా మంజూరైన 2 లక్షల ఎల్ఓసిని స్థానిక మాజీ సర్పంచ్ అజయ్ నాయక్ సమక్షంలో లబ్ధిదారునికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# PUBLIC NOTICE

It is appeal to the general public that my client, G.Yadamma w/o. Yadaiah, 75 years aged Senior Citizen, R/o. H.no.13-4-752/2, Karwan, Hyderabad, her daughter's mobile no.9010147083, had purchased a plot bearing Plot no.29 extent 111.11 Sq.yards in Sy.no.539 situated at Kishannagar, Shadnagar Municipality through a Sale deed doc.no.181/2008 on 04.01.2008 registered at SRO, Shadnagar, the said original document of Sale deed was lost while she traveling from Shadnagar, thereby, G.Yadamma lodged a complaint to the SHO, PS Shadnagar for trace-out of original Sale deed document from Meeseva on 11.07.2024, the SHO PS not registered FIR for the same. My client hereby requested to the public, who has got abovementioned Sale deed original document may be returned to her, a monitory reward be awarded for kindness

**Sd/-P Ramakrishna Advocate**
**#2-3-423/282/B16, Amberpet, Hyderabad-13**
**Mobile no.9390348193**

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## ఎమ్మార్పీఎస్ షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు,పెంటన్నోళ్ల రవికుమార్ మాదిగ



ప్రజావినికిడి,(షాద్ నగర్): నియోజకవర్గంలోనిఇనుముల్ నర్వా గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ఇన్మూల్ నర్వ నూతనంగా గెలిచిన 12వ వార్డు సభ్యులు పెంటన్నోళ్ల రవికుమార్ మాదిగ,మండల కేంద్రమైన నందిగామ గ్రామ నూతన సర్పంచ్ కొమ్ముక ృష్ణఉప సర్పంచ్ ఎర్ర వెంకటేష్ గౌడ్,వార్డ్ సభ్యులు శివగల్ల సురేష్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నందిగామ మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయిన నందిగామలో బడుగు బలహీన వర్గాల మాదిగ జాతిలో పుట్టి నందిగామ కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా నిలిచి నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ, పేద ప్రజలకు అండగా ఉంటూ ప్రజలకు శుభకార్యాలకు,అశుభ కార్యాలకు,ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన అందుబాటులో ఉంటూ..పేద ప్రజలకు అండగా నేనున్నాను అంటూ తన వంతు సహాయ సహకారాలు అందజేస్తూ,ప్రజల్లో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుని గత 15 సంవత్సరాల నుండి రాజకీయాలలో తన సత్తా చాటుతూ ఒకసారి సర్పంచ్ గా గెలిచి,మరొకసారి ఎంపీటీసీగా గెలిచి,ఈసారి జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచిన కొమ్ము క ృష?న్న నీకు నువ్వే సాటి నీకు ఎవరూ లేరు పోటీ అని సర్పంచ్ కొమ్ము క ృష?,ఉప సర్పంచ్ జీర? వెంకటేష్ గౌడ్,వార్డు సభ్యులు శివగల సురేష్,లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తు ధన్యవాదాలు తెలిపారు.స్థానిక ఎన్నికల యుద్ధంలో పోటాపోటీగా పోటీపడి గెలవడం చిన్న విషయం కాదని నిరంతరం ప్రజలలో ఉంటు ప్రజా సేవ చేస్తు ప్రజలకు అండగా ఉంటేనే సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం ఎం ఎస్ పి అధ్యక్షులు, ఈరగార్ క ృష్ణ,ఎమ్మార్పీఎస్ నాయకులు జనార్ధన్ మాదిగ,రాజు, శ్రీధర్,జంగయ్య,నారయణ,తదితరులు పాల్గొన్నారు.

## వెంకటట్ రెడ్డి పల్లి గ్రామానికి తీరనున్న విద్యుత్ కష్టాలు





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూక్ నగర్ మండలం వెంకట్ రెడ్డి పల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి ఎదుర్కుంటున్న విద్యుత్ సమస్యల మీద సర్పంచ్ రమేష్ ప్రత్యేక ద ృష్టి సారించి ఏఈ షణ్ముఖ్ రెడ్డి తో సుదీరంగా చర్చలు జరిపి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలు 24 గంటల లైన్, ట్రాన్స్ఫార్మర్ల కొరత, వేలాడుతున్న కరెంట్ తీగలు,కరెంట్ స్తంభాలు స్ట్రీట్ లైట్ ఆన్ ఆఫ్ ఏర్పాటు చేసి సమస్యలను త్వరలో పరిష్కరించాలని ఏఈ తో కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ నవీన్ కుమార్ రెడ్డి,రైతులు సోమ్ల నాయక్,గోవింద్ నాయక్ మాజీ వార్డు సభ్యులు రమేష్,యువకులు రాము,వెంకట్,భాస్కర్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి అధికారులు సహకరించాలి

### -పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్





**ప్రజావినికిడి,(కొత్తూరు):**గ్రామాల అభివ ృద్ధికి అధికారులు సహకరించాలని పెంజర్ల సర్పంచ ఎర్రోళ్ల జగన్ అన్నారు.కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన ఎర్రోళ్ల జగన్ శుక్రవారం మండల అధికారులు కొత్తూరు సీఐ నరసయ్య,ఎస్సై గోపాలక ృష?,ఎమ్మార్వో రవీందర్ రెడ్డి,ఎంపీడీవో అరుంధతి,ఎంపీఓ విజయలక్ష్మి,డిప్యూటీ ఎమ్మార్వో జంగయ్యలను మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించారు.నూతన సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ కు అధికారులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ,ప్రజల సమస్య లైన సీసీరోడ్లు,తాగునీరు, మురుగు కాలువలు,వీధిలైట్ల పరిష్కారానికి అధికారులు సహకరించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగారం సురేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం



**పజావినికిడి,(కొత్తపేట):ప్రతినిధి,**కొత్తపేట డివిజన్ మోహన్ నగర్ జై శ్రీరామ సేవా సమితి అధ్యక్షుడు ఠాకూర్ ఉపేందర్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమావాస్య అన్నదానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ హాజరై ప్రజలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ,ఈ సత్కార్యానికి ప్రత్యేకంగా ముందడుగు వేసి సేవా భావంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు ఉపేందర్ సింగ్ వారి బ ృందానికి అభినందనలు తెలిపారు.ప్రజల కు సేవ చేయడం, ఆకలితో ఉన్న వారికి అన్నదానం అందిం చడం అనేది అత్యున్నతమైన పుణ్యకార్యం అన్నారు. ఈ సేవా కార్యక్రమం మరింత విస్తరింప చేయాలని,మరెంతో మంది సేవాభావంతో ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వగ్గుల సుందర నారాయణ, సురేందర్ కాట విజయ్ గౌడ్,సంగ్రామ్,స్వర్ణ, కన్న రాజేష్,బిజెపి నాయకులు స్థానిక కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## న్యూఢిల్లీలో బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్

# నితిన్ నాబిన్ జీ ను కలిసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

### కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలిసి శుభాకాంక్షలు తెలిపిన నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి





**ప్రజావినికిడి(షాద్ నగర్):**భారతీయ జనతా పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్గా నియమితులైన నితిన్ నాబిన్ ని బీజేపీ సీనియర్ నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి గురువారం ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలిసి మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీ సందరరేగా,నితిన్ నాబిన్ బీజేపీ జాతీయ నాయకుడిగా బాధ్యతలు నిర్వహించిన రోజుల్లో తనతో జరిగిన పాత పరిచయాలు, అనుభవాలను నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.ఈ సందరరేగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,ఒక సామాన్య కార్యకర్త జాతీయ స్థాయి నాయకుడిగా ఎదగగలిగే అవకాశం కల్పించే పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనని. సిద్ధాంతానికి నిబద్ధంగా పనిచేసే కార్యకర్తలను గుర్తించి గౌరవించే పార్టీ బీజేపీ అని నితిన్ నాబిన్ నాయకత్వంలో తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం.భవిష్యత్ అంతా బీజేపీదే,యువతరానిదే” అని పేర్కొన్నారు.

# కొత్తపేట డివిజన్లో ఆర్యవైశ్య వాసవి మాత సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ






**ప్రజావినికిడి,(కొత్తపేట): ప్రతినిధి,డిసెంబర్ 19,** కొత్తపేట డివిజన్ పరిధిలోని న్యూ నాగోల్ రోడ్ నెంబర్ 2, గాంధీ విగ్రహం వద్ద శ్రీ ఆర్యవైశ్య వాసవి మాత సేవాసమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.సమితి అధ్యక్షుడు ఎర్రమళ్ళ శ్రవణ్ కుమార్ గుప్త నేత ృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద గుప్త హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందరరేగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ఆర్యవైశ్యుల సేవలు మర్చిపోలేనివని అన్నారు.పేద ప్రజలకు అన్నదానం వంటి సేవలతో పాటు నిత్యవసర సరుకుల పంపిణీ,కుట్టు మిషన్ల అందజేత వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న తీరు అభినందనీయమని పేర్కొన్నారు.అధ్యక్షుడు ఎర్రమళ్ళ శ్రవణ్ కుమార్ గుప్త మాట్లాడుతూ, అన్నదాతలు నల్లపాటి కళ్యాణ్ శ్రీనివాసు రత్నప్రభ,శ్రీకాకుళం శ్రీనివాసు పుష్పలత దంపతులను కమిటీ సభ్యులు సన్మానించి అభినందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ క ృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యులు భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు పచ్చిపులుసు శ్రీనివాసరావు, కోశాధికారి కామిశెట్టి శ్రీనివాసులు, అమావాస్య అన్నప్రసాద చైర్మన్ బూశెట్టి సురేష్, అమావాస్య అన్నప్రసాద వైస్ చైర్మన్ నల్లపాటి కళ్యాణ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు,కుల బాంధవులు,స్థానిక నాయకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు : ప్రభాకర్ రావు కస్టోడియల్ పొడిగింపు



న్యూఢిల్లీ,**డిసెంబర్ 19ప్రజావినికిడి** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరోవారం రోజుల పాటు పొడిగించింది సుప్రీం కోర్టు. డిసెంబర్ 25 వరకు కస్టోడియల్ విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. గురువారం ప్రభాకర్ రావు వారం రోజుల కస్టోడియల్ విచారణ పూర్తి అయిన విషయం తెలిసిందే. అయితే ట్యాపింగ్ కేసులో మరికొన్ని రోజులు విచారణ చేయాలని సుప్రీంకోర్టును సిట్ కోరింది. వారం రోజుల కస్టోడియల్ విచారణ రిపోర్ట్ను ఉన్నత న్యాయస్థానానికి సిట్ అందజేసింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణను వారం రోజుల పాటు పొడిగింపుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. డిసెంబర్ 26న పోలీస్ కస్టడీ నుంచి ప్రభాకర్ రావును విడుదల చేయాలని.. తదుపరి విచారణ వరకు ఎలాంటి వ్యతిరేక చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతేకాకుండా ఇంటి నుంచి ఆహారం తెచ్చుకునేందుకు, అవసరమైన మందులు తీసుకునేందుకు ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. కాగా.. కొత్త సిట్ ఏర్పాటుతో ట్యాపింగ్ కేసు మరింత వేగవంతంగా విచారణ జరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్లో 9 మంది అధికారులు ఉన్నారు. సీపీ సజ్జనార్తో పాటు రామగుండం సీపీ అంబరి కిషోర్ ఝా కూడా సిట్లో ఉన్నారు. గతంలో వెస్ట్ జోన్ డీసీపీగా ఉన్న సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్ధిపేట సీపీ విజయ్ కుమార్ కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. మాదాపూర్ డీసీపీ రితి రాజ్, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డితో పాటు రవీందర్, వెంకట గిరి, కేఎస్ రావు, శ్రీధర్, నాగేందర్ రావుతో కొత్త సిట్ ఏర్పాటు అయ్యింది.

## ఐటి ఉద్యోగులే టార్గెట్గా గంజాయి సరఫరా

### రాయదుర్గలో భారీగా గంజాయి స్వాధీనం

హైదరాబాద్,**డిసెంబర్ 19ప్రజావినికిడి** రాష్ట్రంలో గంజాయి సరఫరాను అడ్డుకునేందుకు పోలీసులు అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్నారు. గంజాయిని అమ్ముతున్నా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట గంజాయి సరఫరా జరుగుతూ పట్టుబడటం పోలీసులకు సవాల్గా మారింది. తాజాగా నగరంలోని రాయదుర్గం పోలీస్స్టేషన్లో భారీగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐటీ ఉద్యోగులే టార్గెట్గా గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు.. గంజాయి సరఫరా చేస్తున్న సోహెల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వద్ద నుంచి 17 కేజీల గంజాయి, 2 గ్రాముల ఎండీఎంఏ (ఓఆఓం) డ్రగ్ను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి గంజాయి తెచ్చి ఐటీ ఉద్యోగులకు నిందితుడు సోహెల్ సరఫరా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది. సోహెల్తో పాటు గంజాయి వినియోగించిన ఐదు మంది కస్టమర్లను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.




## ప్రభుత్వ భూమిని రక్షించిన ఫారెస్ట్ అధికారులను సత్కరించిన కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**సాహెబ్ నగర్ కాలన్ రెవెన్యూ పరిధిలోని 201/1 సర్వే నెంబర్ లో ఉన్న 102 ఎకరాల భూమి గుర్రం గూడా రిజర్వ్ ఫారెస్ట్ లోని భాగమేనని సుప్రీంకోర్టు తీర్పునిచ్చినందుకు శుక్రవారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రభుత్వ ఆస్తులు పరిరక్షించినందుకు గుర్రంగూడా లోని అటవీ శాఖ ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందరరేగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ బాధ్యత అధికారులదేనని అన్నారు.ఇట్టి ఫారెస్ట్ భూమిలో కొంత భాగం ప్రజల ఆరోగ్యం కోసం అభివ ృద్ధి చేయాలని అందులో నూతన పార్కును వాకింగ్ ట్రాక్,ఓపెన్ జిమ్, పిల్లల ఆట పరికరాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గారు సంబంధించిన అటవీశాఖ అధికారులను కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన అటవీశాఖ అధికారులు వీలైనంత త్వరగా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పార్కును ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కస్నా నాయక్, బి.యన్.రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు, పురుషోత్తం రెడ్డి, వైదేహి నగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ అధ్యక్షులు క ృష్ణారెడ్డి,చైతన్య నగర్ కాలనీ అధ్యక్షులు సంజీవరెడ్డి, మాజీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి,దేవి పోచమ్మ ఆలయ చైర్మన్ ప్రదీప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మాజీ మంత్రి,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే

# శంకర్ రావు కూతురు సుస్మిత దౌర్జన్యం..

## నాడు నీలగిరి చెట్లు..నేడు కడిరాళ్లు..

**2008 లో రిజిస్ట్రేషన్..2025 పోజీషన్..సర్వే అన్నారు.. హద్దు మీరారు..**

**బూర్గుల భూబాగోతంలో సర్వం సుస్మిత మయం..**

**బూర్గులలో దళిత, యాదవుల భూముల కబ్జాకు యత్నం..**

**ఇందిరమ్మ హయాంలో పంపిణీ చేసిన భూములకు ఎసరు..**

**అడ్డుకుంటే ఇక చిప్పకూడే గతి అంటూ బెదిరింపులు..**

**మాకు న్యాయం చేయండి మహాప్రబో అంటూ లబోదిబో మంటున్న బూర్గుల రైతన్నలు..**

**బూర్గుల భూబాగోతంలో వారం గండం..ఎవరికీ పెను గండగా మారుతుంది.?**





ప్రజావినికిడి,(షాద్ నగర్):రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలంలోని బూర్గుల గ్రామంలో సర్వే అంటూ హద్దు మీరారు రెవెన్యూ వ్యవహారాలు తెలియని అన్నదాతలను ఒక ఆటాడుకున్నారు.ఏళ్ల నాటినుండి చదును చేస్తున్న భూమి మాదే అంటూ కాలు మోపారు.హద్దురాళ్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టి వారిని భయభ్రాంతులకు గురి చేశారు. 2008లో భూమి కొన్నవారు అప్పట్లో నీలగిరి చెట్లను హద్దుగా పెట్టుకున్నారు. అయితే 2025లో సర్వే నిర్వహించి హద్దురాళ్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.కొన్న భూమికి బౌండరీ ఫిక్స్ చేయాలన్న ఆరాటం ఒకరిది..ఏళ్ల నాటి నుండి చదును చేసుకున్న భూమిని కాపాడుకోవాలన్న తాపత్రయం మరొకరిది.ఇలా ఇరువురి మధ్య జరుగుతున్న భూపోరాటం లోని సంఘర్షణకు బూర్గుల గ్రామం కేంద్ర బిందువుగా మారింది. 2008లో భూమి కొన్న భూమికి అఫీషియల్ సర్వే కోసం పలుమార్లు ఆరాటపడ్డారు.ఎట్టకేలకు మూడు రోజులుగా సర్వే పనులు పూర్తి చేశారు.గురువారం వేకువ జామునే హద్దురాళ్ల ఏర్పాటుకు సిద్ధం చేసి అక్కడున్న అన్నదాతలకు అనుకోని షాక్ ఇచ్చిన ఘటనతో అలర్ట్ అయిన రైతన్నలు సుస్మిత మేడం వ్యవహారంపై సీరియస్ అయ్యారు.ఒకరివి పట్టా భూములు, మరొకరివి పిటీ భూములు,ఇంకొకరివి ఇందిరమ్మ ఇచ్చిన భూములు,వేరొకరివి ఎక్స్ ఆర్మీమెన్ భూములు,ఇలా 27, 29,30,31,40,సర్వే నెంబర్లలోని పంట పొలాల రైతులకు తెల్లారే సరికి సర్వే షాక్ తగిలి హద్దు రాళ్ళ ఏర్పాటు పెద్ద యమగండగా మారిన ఘటన రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల గ్రామ శివారులో వెలుగు చూసింది...

ఇక పూర్తి వివరాల్లోకి వెళితే..

బూర్గుల గ్రామ శివారులోని 29,30,31 సర్వే నంబర్లలో సుమారు 14 ఎకరాల 22 గుంటల భూమిని 2008వ సంవత్సరం లో సుస్మిత తండ్రి శంకర్ రావు( మాజీ ఎమ్మెల్యే ) పేరిట సెల్ డీడ్ రిజిస్ట్రేషన్ జరిగినట్టు తెలుస్తుంది. అప్పట్లో క్లారిటీ మిస్సయిందో లేక తెలిసి క్లియరెన్స్ లేని భూమిపై కాలుమోపిందో,నీలగిరి చెట్లను హద్దులుగా మలుచుకొని పొజిషన్లోకి ఎంట్రీ ఇచ్చిన మేడం తీరా కొనుగోలు చేసిన మొత్తం విస్తీరా?న్ని తన ఆధీనంలోకి తీసుకునేందుకు పలుమార్లు ప్రయత్నాలు ముమ్మరంగా చేసినట్లు పేర్కొంది.కొనుగోలు చేసిన వ్యవసాయ భూమికి లేట్ అయిన లేటెస్ట్ గా సైలెంట్ సర్వే నిర్వహించింది. గుట్టు చప్పుడు కాకుండా గురువారం తెల్లవారు జామునే రైతన్నల పంట పొలాల్లోకి బౌండరీ పిక్స్ చేసేందుకు ఫిక్స్ అయ్యి సర్వం సిద్ధం చేసుకుని పని వారితో ఎంట్రీ ఇచ్చి సిమెంట్ కడిలను అన్నదాతల గుండెల్లోకి గుణపాళ్ల దించేసి అందరూ పట్టదారులు అవక్కాయేలా చేసింది. రైతన్నలు తేరుకొని పంట పొలాల్లోకి చేరుకునే లోపే హద్దురాళ్లతో అడ్డుకట్ట వేయడం ఏంటని అన్నదాతలు ప్రశ్నించడమే వారి శాపంగా మారింది. ఇదేంటి అని ప్రశ్నించిన పాపానికి వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ మీపై పోలీసు స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చి చిప్ప కూడూ తినిపిస్తా అంటూ బెదిరించే ప్రయత్నం చేసిందని రైతులు తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు.

ఇదే క్రమంలో మీడియా తో మాట్లాడిన రైతన్నలు ఏళ్ల తరబడి తమ తాతా ముత్తాతలా నుండి వరసత్వంగా సంక్రమించిన భూమిలోనే తాము వ్యవసాయం చేస్తున్నాని రెవిన్యూ "పిటి" హక్కుల రికార్డుల్లో తమ పేర్లు నమోదు అయ్యాయని సర్వే పెరిట కాంచే వేసి తమ భూముల్లోకి కాలు మోపి దౌర్జన్యం చేయడం ఏంటని "పిటి" రైతులు ఆవేదన వ్యక్తం చేస్తుంటే మరో పక్క సర్వే నెంబర్ 27,లోని గౌటన్ భూమి లో ఇందిరమ్మ తమకు ఇచ్చిన భూములు దేశ సేవలో భాగంగా అమారుడైన (ఎక్స్) ఆర్మీ మెన్ కు ప్రభుత్వం 1976లో సర్వే చేసి కట్టబెట్టిన భూముల్లోకి ప్రవేశించి హద్దు బోర్డు తొలిగించి ఎలాంటి ఆనవాలు లేకుండా కడీలు పాతడం ఏంటని అక్కడి స్థానిక రైతులు కబ్జాపై ఆగ్రహంతో ఉగిపోయారు."కర్త కర్మ క్రియ"అన్ని తానే కారులో కూర్చుని కథా నడిపిన కథానాయకిగా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే శంకర్రావు కూతురు సుస్మిత స ృష్టించిన బౌండ్రి ఫెన్సింగ్ అలజడి అన్నదాతల ఆగ్రహానికి కారణంగా అయ్యింది..ఇదే క్రమంలో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్న సమస్య పరిష్కారం దిశగా ఇరు వర్గాలు క ృషి చేయాలని పేర్కొన్నారు.ముందు పొలం పంచాయతీల పై క్లారిటీ వచ్చాకే తదుపరి అడుగులు వేయాలని అంతవరకు ఫెన్సింగ్ వేసే పనులకు పులిస్టాప్ పెట్టాలని పోలీసులు సమక్షంలో పేర్కొన్నా రైతన్నలు వారం రోజుల గడువులోగ తమ వద్ద ఉన్న భూమీకి సంబందించిన రెవిన్యూ పత్రాలను చూపించాలని లేని యెడల 29,30,31, సర్వే నెంబర్లలోని భూమికి కంచె




నిర్మాణం చేస్తానని బదులిచ్చింది.వారం రోజుల గడువులో రెవిన్యూ సమస్య ఎటువంటి కొల్లికి రాదన్న రైతన్నలు గడువు పెంచి సమస్య పరిష్కారానికి క ృషి చేసేలా పునరాలోచించుకోవాలని మేడం కు విన్నవించారు.లేని పక్షంలో పరిణామాలు తీవ్ర రూపం దాలుస్తాయని ఈ సందర్భంగా హేచ్చరించారు. చూడాలి మరి బూర్గుల భూబాగోతంలో సుస్మిత మేడం హద్దుమిరి జరిపిన సర్వేకు రెవిన్యూ శాఖ సహకారంతో బాధిత రైతన్నలు జరుపబోయే నయ సర్వే ఎలాంటి వ్యత్యసం ఉంటుంది.. ఎవరిది వాస్తవంగా తెలుతూ ఎలాంటి మలుపు తిరగనుందో వేచి చూడాల్సిందే మరి..

# కార్మిక చట్టాలను తుంగలో తొక్కడం దారుణం

## కొత్త చట్టాలతో కార్మికుల హక్కులకు భంగం -కేంద్రం తీరుపై మండిపడ్డ లెఫ్ట్ నేతలు

**విజయవాడ డిసెంబర్ 19ప్రజావినికిడి**

కార్మిక చట్టాల రద్దు గురించి పార్లమెంటులో చర్చ జరగాలని ప్రతిపక్షాలు పట్టుపట్టినా కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని లెఫ్ట్ నేతలు మండిపడ్డారు. ఈ కోడ్ల ప్రకారం దేశంలోని 70 శాతం పరిశ్రమల్లోని 74 శాతం కార్మికులకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకుండా పోతున్నాయి. ప్రజా సంక్షేమ చట్టాలను రద్దు చేస్తూ కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను నివారించగలిగే స్థితి రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేన పార్టీలకు వుంది. ఈ పార్టీలు మద్దతు ఇవ్వకపోతే కేంద్ర ప్రభుత్వం మనుగడ కోల్పోతుంది. మన రాష్ట్రంలోని గ్రామీణ కూలీలకు, మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు తోడ్పడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కుదించి రాష్ట్రంపై భారం వేస్తున్న బిల్లును బలపరచి ఆర్థిక భారం రాష్ట్రంపై వేయవద్దని టిడిపి ఎంపీ కోరడం విడ్డూరంగా వుంది. చట్టబద్ధంగా రాష్ట్రానికి రావలసిన నిధులే ఇవ్వని కేంద్రం ఈ విజ్ఞప్తులకు, విన్నపాలకు స్పందిస్తుందా అని అన్నారు.




స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చిన బిజెపి ఏలుబడిలో బ్రిటిష్ కాలం నాటి 12 గంటల పని విధానాన్ని అమలులోకి తెచ్చింది. కార్మికుల జన్మహక్కుగా వున్న సమ్మె హక్కు ప్రమాదంలో పడింది. గతంలో జర్మనీ, ఇటలీ దేశాల్లో ఫాసిస్టు పాలకులు చేసిన మొదటి పని కార్మిక సంఘాలను నిషేధించడం, వారి చట్టబద్ధ హక్కులను కాలరాయడం. నేడు దేశంలో అదే తరహా విధానాలు అమలవుతున్నాయని సిపిఎం నేతలు మధు, గఫూర్లో వేర్వేరుగా అభిప్రాయపడ్డారు. 2005లో ప్రారంభించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ వ్యవసాయ కూలీలకు పనిని హక్కుగా ఇచ్చింది. ఆ హక్కును తొలగించి, రాష్ట్రాలపై నిధుల భారం వేస్తూ వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ (విబి-జి ఆర్ఎఎమ్ జి) బిల్లును ఆమోదించుకున్నారు. వారి మతతత్వ ఎజెండాకు అనుగుణంగానే పాత చట్టంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించి 'రామ్' వచ్చేలా పేరు పెట్టారని మండిపడ్డారు. గత ఐదు సంవత్సరాలుగా ఉపాధి చట్టానికి కేంద్రం నిధులు తగ్గిస్తూ వచ్చింది. ఈ చట్టంలో అవినీతి జరుగుతుందని, వ్యవసాయ సమస్యలకు కారణమని, ఉచిత పథకాలు ఎంత కాలమని బిజెపి నేతలు, వారి అనుంగ మీడియా చాలా కాలంగా చేస్తున్న ప్రచారానికి తగ్గట్టుగానే కొత్త బిల్లును తెచ్చారని మండిపడ్డారు. 12.16 కోట్ల మంది గ్రామీణ పేదలకు ఇచ్చే ఈ అతికొద్ది మొత్తమే అవినీతి, అక్రమం అయితే మోడీ 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ కంపెనీలకు రూ.17.2 లక్షల కోట్ల రుణాలను రద్దు చేయడాన్ని ఏమనాలని నిలదీశారు.

# 29 నుండి జనవరి 2వ తేదీ వరకు

## కపిలేశ్వరాలయంలో తెప్పోత్సవాలు

**తిరుపతి,డిసెంబర్ 19ప్రజావినికిడి** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 29 నుండి జనవరి 2వ తేదీ వరకు తెప్పోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. ఐదు రోజులపాటు జరిగే తెప్పోత్సవాల లో మొదటిరోజైన డిసెంబరు 29వ తేదీన శ్రీ వినాయక స్వామివారు, శ్రీ చంద్రశేఖర్ స్వామివారు పుష్కరిణిలో 9 చుట్లు విహరిస్తారు. నవంబరు 30న శ్రీ వళ్ళి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామివారు 9 చుట్లు, డిసెంబరు 31న శ్రీ సోమస్కందస్వామివారు 9 చుట్లు, జనవరి 1న శ్రీ కామాక్షి అమ్మవారు 9 చుట్లు, జనవరి 2న శ్రీ చండికేశ్వరస్వామివారు మరియు శ్రీ చంద్రశేఖర స్వామివారు తెప్పలపై 9 చుట్లు తిరిగి భక్తులకు దర్శనమిస్తారు. ప్రతిరోజూ సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు ఊంజల సేవ, తెప్పోత్సవాలు నిర్వహిస్తారు.జనవరి 3వ తేదీన ఆరుద్ర దర్శన మహోత్సవం సందర్భంగా ఉదయం 6 నుండి రాత్రి 9 గంటల వరకు శ్రీ నటరాజస్వామివారు, శ్రీ శివగామి అమ్మవారు, శ్రీ మాణిక్యవాసగ స్వామివారి ఉత్సవ విగ్రహాలను పురవీధులలో ఊరేగించనున్నారు. తెప్పోత్సవాల సందర్భంగా టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంకీర్తనలు ఆలపిస్తారు.

# బెట్టింగ్ యాప్స్ కేసు...

## క్రికెటర్లు యువరాజ్ , రాబిన్ ఊతప్ప ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ

**డిసెంబర్ 19ప్రజావినికిడి**



అక్రమ బెట్టింగ్ యాప్కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో భాగంగా భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్పతో పాటు ప్రముఖ నటుడు సోనూ సూద్, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు శు క్రవారం అధికారిక వర్గాలు వెల్లడించాయి.ఈ జాబితాలో నటి నేహా శర్మ, మోడల్ ఊర్వశీ రౌతేలా తల్లి, బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రాల ఆస్తులు కూడా ఉన్నాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. జప్తు చేసిన ఆస్తుల్లో యువరాజ్ సింగ్కు చెందిన రూ.2.5 కోట్లు, సోనూ సూద్కు చెందిన రూ.1 కోటి, మిమీ చక్రవర్తికి చెందిన రూ.59 లక్షలు, నేహా శర్మకు చెందిన రూ.1.26 కోట్లు, రాబిన్ ఊతప్పకు చెందిన రూ.8.26 లక్షలు, ఊర్వశీ రౌతేలా తల్లికి చెందిన రూ.2.02 కోట్ల ఆస్తులు ఉన్నాయి.విదేశాల్లో రిజిస్టర్ అయిన '1xbet అనే అక్రమ బెట్టింగ్ యాప్ ద్వారా రూ.1000 కోట్లకు పైగా మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో గతంలోనే ఈ సెలబ్రిటీలందరినీ ఈడీ విచారించింది. వారి ఆస్తులను 'అక్రమ సంపాదన'గా (ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్) పరిగణించి తాజా చర్యలు తీసుకుంది. ఇదే కేసులో గతంలో మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలకు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన విషయం తెలిసిందే.

# కొత్త కొత్త ఎత్తులతో సైబర్ మోసాలు

## న్యూ ఇయర్ గిఫ్ట్, క్రిస్మస్ గిఫ్ట్ లింక్‌లను క్లిక్ చేయవద్దు

## అప్రమత్తంగా ఉండకుంటే అంతే సంగతులు -హైచ్చరించిన సైబర్ పోలీసులు

**హైదరాబాద్,డిసెంబర్ 19ప్రజావినికిడి**

క్రిస్మస్ గిఫ్ట్, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ సైబర్ నేరగాళ్లు చేసే మోసాల బారిన పడవద్దని పోలీసులు హెచ్చరించారు. ఎప్పటికప్పుడు మారుతున్న సమాజంలోని పరిస్థితులకు అనుగుణంగా సైబర్ నేరగాళ్లు వారి నేర విధానాన్ని మార్చుకుంటూ ప్రజలను మోసం చేయడానికి కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారని ప్రజలను హెచ్చరించారు. పండుగ సీజన్ ప్రారంభమైన వెంటనే ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్ ఫారమ్‌లలో విపరీతమైన విక్రయాలు ప్రారంభమవుతాయని కొంత మందికి క్రిస్మస్ గిఫ్ట్ అంటూ, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ వాట్సాప్ లేదా ఇమెయిల్‌లో సందేశాలతో లింక్ లు వస్తుంటాయని, ఆ లింక్ లను క్లిక్ చేసి మోసపోవద్దని, చిన్నగా 500



డాలర్ల గిఫ్ట్ కార్డ్‌ను గెలుచుకోండి అని మెసేజ్‌లు వస్తుంటాయని, ఆ లింక్ లపై క్లిక్ చేసిన తర్వాత దానితో ఓ లింక్ కూడా ఉంటుందని, దీనికి ఇచ్చే కాప్షన్ కూడా మిమ్ములను ఆ లింక్ క్లిక్ చేసే విధంగా పురిగొల్పుతుందన్నారు. కాబట్టి ఎలాంటి పరిస్థితిలలోను అపరిచితుల నుంచి వచ్చిన లింక్ లపై క్లిక్ చేయవద్దని, మీ వ్యక్తిగత సమాచారం పాన్‌కార్డు నంబర్, పాన్‌కార్డ్ ఫోటోలు అపరిచిత లింక్ లలో పంచుకోవద్దు అని సూచించారు. ఒకవేళ ఆ లింక్‌లో వివరాలు ఇస్తే మీ వ్యక్తిగత వివరాలు మీ ఫోన్ నంబర్ ఆధారంగా మీ బ్యాంక్ ఎకౌంట్ నుంచి డబ్బులు ఖాళీ అవుతాయని హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఏదైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే సంబంధిత మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు, మీ దగ్గర లోని పోలీసు స్టేషన్ నంబర్ కు గాని కాల్ చేయాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.




# సిరీస్ సొంతం

## ఆఖరుటీ20 లో భారత్ ఘన విజయం

## తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య ధనాధన్ షో -వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా మ్యాజిక్

-అహ్మదాబాద్ : ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ టీమ్ ఇండియా 3-1తో సొంతమైంది. శుక్రవారం అహ్మదాబాద్‌లో జరిగిన ఆఖరు టీ20లో ఆతిథ్య భారత్ 30 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 232 పరుగుల భారీ ఛేదనలో ఓపెనర్ క్వింటన్ డికాక్ (65, 35 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లు), డెవాల్డ్ బ్రెవిస్ (31, 17 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించటంతో 10 ఓవర్లలో 118/1తో పటిష్టంగా నిలిచిన సఫారీలు.. బుమ్రా, వరుణ్ చక్రవర్తి మ్యాజిక్‌కు తేలిపోయారు. విరామం తర్వాత వరుస వికెట్లు పడగొట్టిన భారత్ మ్యాచ్‌ను చేతుల్లోకి తీసుకుంది. 20 ఓవర్లో 8 వికెట్లకు దక్షిణాఫ్రికా 201 పరుగులే చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 231 పరుగుల భారీ స్కోరు చేసింది. తిలక్ వర్మ (73, 42 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్), హార్దిక్ పాండ్య (63, 25 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లు) అర్ధ సెంచరీలతో కదం తొక్కారు. భారత పర్యటనలో టెస్టు సిరీస్‌ను 2-0తో సాధించిన దక్షిణాఫ్రికా.. వన్డే సిరీస్‌ను 1-2, టీ20 సిరీస్‌ను 1-3తో ఓటమిపాలైంది.

### తిలక్, హార్దిక్ షో

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన భారత్‌కు ఓపెనర్లు శుభారంభం అందించారు. అభిషేక్ శర్మ (34) ఆరు ఫోర్లు, ఓ సిక్సర్‌తో ధనాధన్ జోరు చూపించగా.. సంజు శాంసన్ (37) సైతం 4 ఫోర్లు, 2 సిక్సర్లతో చెలరేగాడు. దీంతో తొలి వికెట్‌కు భారత్ 63 పరుగులు జోడించింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (5) మరోసారి నిరాశపరిచాడు. నం.3 బ్యాటర్ తిలక్ వర్మ (73), ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య (63) అర్ధ సెంచరీలతో చెలరేగారు. సంజు శాంసన్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిర్మించిన తిలక్ వర్మ.. హార్దిక్ పాండ్యతో కలిసి విధ్వంసం సృష్టించాడు. పాండ్య, తిలక్ నాల్గో వికెట్‌కు 115 పరుగుల భారీ భాగస్వామ్యం నిర్మించారు. ఏడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో తిలక్ వర్మ 30 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించగా.. నాలుగు ఫోర్లు, ఐదు సిక్సర్లతో 16 బంతుల్లోనే హార్దిక్ ఫిఫ్టీ పూర్తి చేశాడు. ఈ ఇద్దరి జోరుతో 17.4 ఓవర్లలోనే భారత్ 200 మార్క్ చేరుకుంది. పాండ్య నిష్క్రమించినా.. శివమ్ దూబె (13 నాటౌట్) ఓ ఫోర్, సిక్సర్‌తో చెలరేగాడు. ఆఖరు ఓవర్లో తిలక్ వర్మ రనౌట్‌గా అవుటయ్యాడు. 20 ఓవర్లలో భారత్ 5 వికెట్లకు 231 పరుగులు చేసింది.

### డికాక్ మెరిసినా..

232 పరుగుల భారీ ఛేదనలో ఓపెనర్ క్వింటన్ డికాక్ (65) దంచికొట్టాడు. అర్ష్‌దీప్ సింగ్ ఓవర్లో రెండు సిక్సర్లు, ఫోర్లతో 23 పరుగులు పిండుకున్న డికాక్.. వరుణ్ చక్రవర్తిని సైతం ఉతికారేశాడు. దీంతో తొలి ఆరు ఓవర్లలో సఫారీలు 67 పరుగులు పిండుకున్నారు. ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 30 బంతుల్లో అర్ధ సెంచరీ బాదిన డికాక్.. దక్షిణాఫ్రికాను లక్ష్యం దిశగా నడిపించాడు. మరో ఓపెనర్ రీజా హెండ్రిక్స్ (13) తోడుగా తొలి వికెట్‌కు 69 పరుగులు జోడించిన డికాక్%ా% డెవాల్డ్ బ్రెవిస్ (31)తో కలిసి రెండో వికెట్‌కు 51 పరుగులు



జోడించాడు. 10 ఓవర్లలో 118/1తో సఫారీ ఫేవరేట్‌గా నిలిచింది. విరామం తర్వాత బంతి అందుకున్న బుమ్రా.. డికాక్‌ను అవుట్ చేయగా.. ఆ తర్వాత హార్దిక్ బ్రెవిస్‌ను సాగనంపాడు. వరుణ్ ఒకే ఓవర్లో మార్‌క్రామ్ (6), ఫెరీరా (0)లను మాయ చేయటంతో సఫారీలు కష్టాల్లో పడ్డారు. మార్కో యాన్సెన్ తనదైన శైలిలో దూకుడు చూపించినా.. మరో ఎండ్ నుంచి సహకారం దక్కలేదు. వరుణ్ చక్రవర్తి (4/53) నాలుగు వికెట్లతో మాయ చేశాడు.

# యువరాజ్ సింగ్, ఉతప్ప ఆస్తులు ఈడీ అటాచ్

## బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం



ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం జరిగింది. భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. ఇందులో యువరాజ్ సింగ్ రూ.2.5 కోట్లు, ఉతప్ప రూ.8.26 లక్షల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఈ ఇద్దరు ఆటగాళ్లతోపాటు ప్రముఖ సినీ సెలబ్రిటీల ఆస్తులను సైతం ఈడీ అటాచ్ చేసింది. మొత్తం రూ. 7.93 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ లిస్ట్‌లో యువీ, ఉతప్పతోపాటు సినీ నటులు ఊర్వశీ రౌతెలా, సోనూ సూద్, మిమి చక్రహొర్తి, అంకుశ్ హజారా, నేహా శెట్టి ఉన్నారు. వీళ్లంతా గతంలో '1%ఇదీవ్%' అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్ కేసు వ్యవహారంలో ఇప్పటికే వీళ్లకు నోటీసులు ఇచ్చిన దర్యాప్తు సంస్థ విచారించింది. అలాగే అనేక మందిని ఈ యాప్ లూటీ చేసినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. ఇదే కేసులో ఇప్పటికే మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను కూడా ఈడీ అటాచ్ చేసింది. మొత్తం రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ సెలబ్రిటీలు అందరూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ 1%ఇ% తో ఎండార్స్‌మెంట్ అగ్రిమెంట్లు చేసుకున్నారని, సోషల్ మీడియాలో యాప్‌ను ప్రమోషన్ చేశారని దర్యాప్తులో స్పష్టమైంది.కాగా, 2011 వన్డే వరల్డ్‌కప్‌లో టీమ్ఇండియా ఛాంపియన్‌గా నిలవడంలో యువరాజ్ సింగ్ కీలక పాత్ర పోషించారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన యువీ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచాడు. ఇక 2019లో యువీ అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ఇచ్చేశాడు.

# ఫైనల్లో యువ భారత్

## శ్రీలంకపై ఘన విజయం -ఫైనల్లో పాక్‌తో అమీతుమీ

## అండర్-19 ఆసియా కప్



దుబాయ్: వైస్-కెప్టెన్ విహాన్ మల్హోత్ర (45 బంతుల్లో 61 నాటౌట్), ఆరోన్ జార్జ్ (49 బంతుల్లో 58 నాటౌట్) చెలరేగడంతో అండర్-19 ఆసియా కప్‌లో భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో యువ భారత్ 8వికెట్లతో శ్రీలంకను చిత్తు చేసింది. ఆదివారం జరిగే ఫైనల్లో పాకిస్థాన్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. మరో సెమీస్‌లో బంగ్లాదేశ్‌పై పాక్ నెగ్గింది. వర్షంవల్ల భారత్-లంక మ్యాచ్‌ను 20 ఓవర్ల చొప్పున కుదించారు. టాస్ కోల్పోయి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 20 ఓవర్లలో 138/8 స్కోరు సాధించింది. హెనిల్ పటేల్, కనిష్క్ చౌహాన్ చెరో రెండు వికెట్లు తీశారు. ఛేదనలో భారత్ 18 ఓవర్లలో 139/2 స్కోరు చేసి అలవోకగా నెగ్గింది. విహాన్, ఆరోన్ మూడో వికెట్‌కు అభేద్యంగా 114 పరుగులు జోడించారు. దాంతో విహాన్-ఆరోన్‌లకు సంయుక్తంగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఇక రెండో సెమీఫైనల్‌నూ వర్షం వల్ల 27 ఓవర్ల చొప్పున నిర్ణయించారు. తొలుత బంగ్లా 26.3 ఓవర్లలో 121 రన్స్‌కు కుప్పకూలింది. సులువైన లక్ష్యాన్ని పాక్ 16.3 ఓవర్లలో 122/2 స్కోరుతో ఛేదించింది.

# ధోనీ స్థానాన్ని కార్తీక్ శర్మ భర్తీ చేసేనా?



భారత క్రికెట్ చరిత్రలో మహేంద్ర సింగ్ ధోనీ స్థానాన్ని భర్తీ చేయడం ఎవరికైనా ఒక పెద్ద సవాలు. ఫినిషర్‌గా, మెరుపు వేగంతో వికెట్ కీపింగ్ చేస్తూ మ్యాచ్‌లను గెలిపించే ధోనీ లాంటి ఆటగాడి కోసం భారత్ ఎప్పటి నుంచో వెతుకుతోంది. అయితే, తాజాగా ఐపీఎల్ 2026 వేలంలో జరిగిన ఒక సంఘటన చూస్తుంటే.. భారత్‌కు ఆ 'నెక్స్ట్ ధోనీ' దొరికేశాడన్న చర్చ మొదలైంది. ఆ సంచలన ఆటగాడే కార్తీక్ శర్మ. అబుదాబిలో జరిగిన ఐపీఎల్ 2026 వేలంలో రాజస్థాన్‌కు చెందిన 19 ఏళ్ల వికెట్ కీపర్ బ్యాటర్ కార్తీక్ శర్మ హాట్ టాపిక్ అయ్యాడు. కేవలం రూ. 30 లక్షల బేస్ ప్రైస్‌తో వేలంలోకి వచ్చిన ఇతని కోసం ఫ్రాంచైజీల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. చివరకు చెన్నై సూపర్ కింగ్స్ ఏకంగా రూ. 14.20 కోట్లు వెచ్చించి ఇతనిని దక్కించుకుంది. ఐపీఎల్ చరిత్రలో ప్రశాంత్ వీర్‌తో కలిసి అత్యంత ఖరీదైన అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా (అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడకుండా) కార్తీక్ శర్మ రికార్డు స ృష్టించాడు. చెన్నై జట్టు ధోనీ వారసుడి కోసం చూస్తున్న తరుణంలో, కార్తీక్ శర్మను ఎంచుకోవడం వెనుక ధోనీ హస్తం కూడా ఉందని వార్తలు వినిపిస్తున్నాయి.కార్తీక్ శర్మ ఈ స్థాయికి చేరుకోవడం వెనుక ఎన్నో త్యాగాలు ఉన్నాయి. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన కార్తీక్ కోసం అతని తల్లిదండ్రులు ఆస్తులను కూడా విక్రయించారు. కార్తీక్ శిక్షణ కోసం అతని తండ్రి వ్యవసాయ భూమిని అమ్మేశారు. అతని తల్లి తన బంగారు నగలను సైతం తాకట్టు పెట్టి కుమారుడి క్రీడా కలలకు మద్దతుగా నిలిచారు. ఒకానొక దశలో దేశవాళీ టోర్నమెంట్‌ల సమయంలో డబ్బులు లేక కార్తీక్ మరియు అతని తండ్రి నైట్ షెల్టర్లలో నిద్రించిన రోజులు కూడా ఉన్నాయి.ధోనీకి ఉన్న కొన్ని లక్షణాలు కార్తీక్ శర్మలో ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. దేశవాళీ క్రికెట్‌లో 164కు పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ సిక్సర్ల వర్షం కురిపించాడు. అలాగే, వికెట్ల వెనుక చురుకుగా ఉంటూనే, బ్యాటింగ్‌లో ఒత్తిడిని దరిచేరనీయకుండా మ్యాచ్‌ను ముగించే సత్తా ఇతని సొంతం. క్లీన్ హిట్టింగ్‌తో బంతిని మైదానం వెలుపలికి పంపడంలో ఇతడు దిట్ట. ప్రస్తుతం టీమ్ ఇండియాలో వికెట్ కీపర్ స్థానం కోసం పోటీ ఎక్కువగా ఉన్నప్పటికీ, ఒక పక్కా ఫినిషర్ అవసరం ఉంది. ఐపీఎల్ 2026లో చెన్నై తరఫున కార్తీక్ గనుక మెరిస్తే, త్వరలోనే భారత జట్టులో నీలి రంగు జెర్సీలో చూడటం ఖాయమని క్రికెట్ పండితులు జోస్యం చెబుతున్నారు.కష్టాల కడలిని దాటి వచ్చిన ఈ యువకెరటం, ఐపీఎల్ వేదికగా తన సత్తా చాటి భారత క్రికెట్‌లో ధోనీ వారసుడిగా ఎదుగుతాడని కోట్లాది మంది అభిమానులు ఆశిస్తున్నారు.

# సెమీస్‌కు సాత్విక్ జోడీ

హాంగ్జౌ: భారత బ్యాడ్మింటన్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ శెట్టి బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో హ్యాట్రిక్ విజయాలతో సెమీస్‌కు దూసుకెళ్లింది. గ్రూప్-బిలో భాగంగా శుక్రవారం జరిగిన తమ ఆఖరి, మూడో మ్యాచ్‌లో మూడోసీడ్ సాత్విక్ ద్వయం 17-21, 21-18, 21-15తో చిరకాల ప్రత్యర్థి జంట, పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత ఆరోన్ యా/సో వూ యిక్ (మలేసియా)ను చిత్తు చేసింది. గంటకుపైగా సాగిన హోరాహోరీ పోరులో తొలి గేమ్ కోల్పోయినా వెరవని భారత జోడీ.. తర్వాతి రెండు గేముల్లో అద్భుతంగా పుంజుకుంది.. దీంతో వరుసగా మూడు విజయాలతో అజేయంగా నిలిచిన సాత్విక్ జంట.. గ్రూప్ టాపర్‌గా సెమీఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. ఈ క్రమంలో భారత్ తరఫున ఈ మెగా టోర్నీలో సెమీస్ చేరిన తొలి పురుషుల డబుల్స్ జంటగా సాత్విక్/చిరాగ్ రికార్డుకెక్కారు.




# బాగా ఆడినా సెలెక్ట్ చేయలేదు

## టీమిండియా ఓపెనర్ ఇషాన్ కిషన్



తాను మెరుగైన ప్రదర్శన చేసినా భారత సెలెక్టర్లు పట్టించుకోలేదని టీమిండియా ఓపెనర్ ఇషాన్ కిషన్ అన్నాడు. ఆ సమయంలో కాస్త బాధపడినా.. తనకు తాను సర్ది చెప్పుకున్నానని తెలిపాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025ని ఇషాన్ కిషన్ సారథ్యంలోని జార?ండ్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. హర్యానాతో గురువారం జరిగిన ఫైనల్లో ఇషాన్ కిషన్ సారథ్యంలోని జార?ండ్.. 69 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్(49 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్స్‌లతో 101) విధ్వంసకర శతకంతో జార?ండ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన ఇషాన్ కిషన్.. ఫలితం ఆశించకుండా తన ప్రయత్నం తాను చేస్తున్నానని తెలిపాడు. ఈ విజయం తన జీవితంలో మరిచిపోలేని అదుతేమైన క్షణమని చెప్పుకొచ్చాడు. 'నేను భారత జట్టుకు ఎంపిక కానప్పుడు చాలా బాధపడ్డాను. ఎందుకంటే నేను బాగా రాణించినా.. నాకు అవకాశం దక్కలేదు. ఇంకా నేను మెరుగ్గా ఆడలేమోనని నాకు నేను చెప్పుకున్నాను. బహుషా జట్టును గెలిపించాలేమో.. సమష్టిగా రాణించాలేమోనని భావించాను. ఇలాంటి పరిస్థితుల్లో నిరాశకు గురవ్వకుండా చూసుకోవడం కీలకం. కుర్రాళ్లకు నేను ఇచ్చే సలహా కూడా ఇదే. నిరాశ ఎప్పుడూ మిమ్మల్ని ఒక అడుగు వెనక్కి నెట్టేస్తుంది. నిరాశకు లోనవ్వకుండా మరింత కష్టపడేందుకు ప్రయత్నించాలి. మీపై మీకు నమ్మకం ఉండాలి. లక్ష్యంపై ఫోకస్ పెట్టాలి.చాలా సార్లు అవకాశం దక్కుతుందని చూస్తారు. కానీ జట్టులో మీ పేరు కనిపించదు. అలాంటి సమయంలో బాధ కలుగుతుంది. నేనైతే అలాంటి స్థితిలో లేను. నేను ఫలితాన్ని పట్టించుకోవడం లేదు. అత్యుత్తమ ప్రదర్శన చేయడంపైనే ఫోకస్ పెట్టాను.సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ విజయం నా జీవితంలోనే మరిచిపోలేని క్షణం. ఎందుకంటే నా కెప్టెన్సీలో ఎప్పుడూ దేశవాళీ టోర్నీ గెలవలేదు. ఇది మనల్ని మనం నిరూపించుకోవాల్సిన సమయం. కొన్నిసార్లు మనల్ని మనం సందేహించునే పరిస్థితులు ఎదురవుతాయి. కానీ ఇలాంటి విజయాలు సాధించినప్పుడు అవన్నీ మరిచిపోతాం. మీ సామర్థ్యం ఏంటో.. మీ ఆటలో ఎలాంటి మార్పులు చేసుకోవాలో, ఆటను ఎలా మలుపు తిప్పాలో అర్థమవుతుంది. ఈ విజయంతో నాపై నాకు నమ్మకం పెరిగింది. ముఖ్యంగా నా బ్యాటింగ్‌పై మరింత విశ్వాసం ఏర్పడింది.'అని ఇషాన్ కిషన్ చెప్పుకొచ్చాడు.

## ‘అఖండ 2’ సక్సెస్.. వారణాసిలో బాలయ్య, బోయపాటి ప్రత్యేక పూజలు



నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన ‘అఖండ 2’ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేసింది. ఈ సినిమా విజయోత్సాహంలో భాగంగా బాలకృష్ణ, బోయపాటి శ్రీను వారణాసిలో పర్యటించి కాశీ విశ్వనాథుని దర్శించుకున్నారు.
సినిమా సక్సెస్ అయిన సందర్భంగా చిత్ర బృందం వారణాసిలో ప్రత్యేక పూజలు నిర్వహించింది. ఈ పర్యటనలో బాలకృష్ణ, బోయపాటి ఇద్దరూ సంప్రదాయ పట్టు వస్త్రాలు ధరించి కనిపించారు. దీనికి సంబంధించిన ఒక వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులు ఈ వీడియోను విస్తృతంగా షేర్ చేస్తున్నారు.డిసెంబర్ 12న విడుదలైన ‘అఖండ 2’ చిత్రానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. హిందుత్వం, ఆధ్యాత్మికత నేపథ్యంతో తెరకెక్కిన ఈ చిత్రంలో సంయుక్త మీనన్ కథానాయికగా, ఆది పినిశెట్టి ప్రతినాయకుడిగా నటించారు.

## ‘పుష్ప 2’ రికార్డు బ్రేక్ చేసిన ‘ధురంధర్’...

### ఓటీటీలో ఆల్ టైమ్ రికార్డు!




బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ ‘ధురంధర్’ థియేటర్లలో రికార్డులు సృష్టిస్తూనే, ఓటీటీ డీల్‌లోనూ కొత్త సంచలనానికి తెరలేపింది. ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ కళ్లు చెదిరే ధరకు సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ డీల్ విలువ ఏకంగా రూ. 285 కోట్లుగా ఉంది. ఇది ఇటీవలే ‘పుష్ప 2’ సాధించిన రూ. 275 కోట్ల ఓటీటీ డీల్‌ను అధిగమించడం గమనార్హం.‘ఉరీ’ ఫేమ్ ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదలైంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 700 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి, రూ. 1000 కోట్ల క్లబ్ వైపు దూసుకెళుతోంది. ఈ నేపథ్యంలోనే ఓటీటీ హక్కులకు భారీ పోటీ ఏర్పడింది. నిబంధనల ప్రకారం, థియేటర్లలో విడుదలైన 8 వారాల తర్వాత, అంటే 2026 జనవరి 30 లేదా ఫిబ్రవరి మొదటి వారంలో ‘ధురంధర్’ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అయ్యే అవకాశం ఉంది.అయితే, ఈ సినిమాకు సీక్వెల్ కూడా ఉండటంతో నెట్‌ఫ్లిక్స్ కుదుర్చుకున్న రూ. 285 కోట్ల ఒప్పందం కేవలం మొదటి భాగానికా లేక రెండు భాగాలకు కలిపా అన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ చిత్రంలో ఆర్. మాధవన్, సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, అర్జున్ రాంపాల్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించారు. ఇక ‘ధురంధర్: రివెంజ్’ పేరుతో రానున్న రెండో భాగం 2026 మార్చి 19న విడుదల కానుంది.



## తెలుగు సినిమాలను మిస్ అవుతున్నా

టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలిగిన రకుల్ ప్రీత్ సింగ్, తాను మళ్లీ తెలుగు సినిమాల్లో నటించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మంచి కథ కోసం ఎదురుచూస్తున్నానని, ‘బాహుబలి’ వంటి గొప్ప చిత్రంలో నటించడం తన కల అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.హైదరాబాద్‌లోని పంజాగుట్టలో ప్రముఖ మేకప్ ఆర్టిస్ట్ కడాలి చక్రవర్తి (చక్రి) కొత్తగా ఏర్పాటు చేసిన “సెకండ్ స్కిన్ మేకప్ స్టూడియో – అకాడమీ”ని రకుల్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, తెలుగు చిత్ర పరిశ్రమతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.“నాకు తొలి విజయాన్ని అందించింది తెలుగు సినిమానే. ఇక్కడి ప్రేక్షకులు నన్ను ఎంతో ఆదరించారు. ఈ మధ్య కాలంలో తెలుగు సినిమాలు చేయకపోవడంతో అందరినీ చాలా మిస్ అవుతున్నాను. మంచి కథ దొరికితే తప్పకుండా నటిస్తాను. నా అభిమానులంతా నా కోసం ప్రార్థించండి” అని రకుల్ కోరారు. హైదరాబాద్‌లో ఉండి షూటింగ్ చేయాలనే కోరిక బలంగా ఉందని, ప్రస్తుతం కొన్ని కథలు వింటున్నానని ఆమె వెల్లడించారు.‘వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్’ చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన రకుల్, అతి తక్కువ కాలంలోనే ఎన్టీఆర్, మహేశ్ బాబు, రామ్ చరణ్ వంటి అగ్ర హీరోలతో కలిసి నటించి స్టార్‌డమ్ సంపాదించారు. ప్రస్తుతం బాలీవుడ్ చిత్రాలపై దృష్టి సారించిన ఆమె, నిర్మాత జాకీ భగ్నానీని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే.



## ట్రంప్ ఇచ్చిన క్రిస్మస్ విందుకు హాజరైన బాలీవుడ్ నటి మల్లికా షెరావత్

ప్రముఖ బాలీవుడ్ నటి మల్లికా షెరావత్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌లో జరిగిన క్రిస్మస్ విందుకు ఆమెకు ప్రత్యేక ఆహ్వానం అందింది. నిన్న జరిగిన ఈ వేడుకకు హాజరైన మల్లిక, తన ఆనందాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. ఇవాళ ఇన్‌స్టాగ్రామ్‌లో అక్కడి ఫొటోలను, వీడియోలను షేర్ చేశారు.ఈ వేడుకలో పాల్గొనడం “మాటల్లో చెప్పలేని అదుతేమైన అనుభూతి” అని మల్లికా పేర్కొన్నారు. తనకు ఈ గౌరవం దక్కినందుకు క ృతజ్ఞతలు తెలిపారు. అందంగా అలంకరించిన క్రిస్మస్ చెట్లు, విద్యుత్ దీపాల మధ్య దిగిన ఫొటోలను ఆమె పోస్ట్ చేశారు. ఈ సందరరేగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న వీడియోను కూడా ఆమె పంచుకున్నారు. ఆ వీడియోలో ప్రేక్షకుల్లో మల్లిక కూడా కనిపించారు.మల్లికా షెరావత్‌కు వైట్‌హౌస్ నుంచి ఆహ్వానం రావడం ఇది రెండోసారి. గతంలో 2011లో బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్‌కు ఆమె హాజరయ్యారు. 2008 అమెరికా ఎన్నికల నేపథ్యంలో తెరకెక్కిన ‘పాలిటిక్స్ ఆఫ్ లవ్’ చిత్రంలో నటించినందుకు అప్పట్లో ఆమెను ఆహ్వానించారు.కెరీర్ విషయానికొస్తే, ‘మర్డర్’ సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన మల్లిక.. ‘హిస్స్’, ‘పాలిటిక్స్ ఆఫ్ లవ్’ వంటి అంతర్జాతీయ చిత్రాల్లో కూడా నటించారు. ఇటీవల ఆమె రాజ్‌కుమార్ రావ్, త ృప్తి డిమ్రితో కలిసి ‘విక్కీ విద్యా కా వో వాలా వీడియో’ చిత్రంలో కనిపించారు.

## చూసేవాళ్ల కళ్లలోనే లోపం

### విమర్శలను కొట్టిపారేసిన నటుడు



ప్రముఖ నటుడు ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన ‘ధురంధర్’ సినిమా ట్రైలర్ లాంచ్‌లో జరిగిన ఓ సంఘటనపై సీనియర్ నటుడు రాకేశ్ బేడీ తాజాగా స్పందించారు. ఈ సినిమాలో ఆయన 71 ఏళ్ల రాజకీయ నాయకుడి పాత్ర పోషించగా, 20 ఏళ్ల సారా అర్జున్ ఆయన కూతురిగా నటించింది. ట్రైలర్ విడుదల కార్యక్రమంలో రాకేశ్, సారాని ఆప్యాయంగా పలకరించిన వీడియో వైరల్ అయింది. ఆయన ఆమె భుజంపై ముద్దు పెడుతున్నట్లు కనిపించడంతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై రాకేశ్ స్పందిస్తూ ‘ఇది చాలా మూర?త్వం’ అని కొట్టిపారేశారు.“సారా వయసులో నా కన్నా సగానికంటే తక్కువ. సినిమాలో నా కూతురిగా నటించింది. షూటింగ్ సమయంలో కలిసినప్పుడల్లా ఒక తండ్రికి కూతురు ఎలా ఆప్యాయంగా హగ్ ఇస్తుందో, తను కూడా నన్ను అలాగే పలకరించేది. మా మధ్య మంచి తండ్రీకూతుళ్ల బంధం ఉంది. ఆ రోజు వేదికపై కూడా అదే ఆప్యాయతను చూపించాను. కానీ ప్రజలు అందులోని ప్రేమను చూడటం లేదు. చూసేవాళ్ల కళ్లలోనే లోపం ఉంటే మనమేం చేయగలం?” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సారా తల్లిదండ్రులైన నటుడు రాజ్ అర్జున్, సన్య కూడా ఆ కార్యక్రమానికి హాజరయ్యారని రాకేశ్ గుర్తు చేశారు. “ఆమె తల్లిదండ్రులు అక్కడే ఉండగా, బహిరంగంగా అందరి ముందు నేనెందుకు చెడు ఉద్దేశంతో అలా ప్రవర్తిస్తాను? సోషల్ మీడియాలో చిన్న విషయాన్ని పెద్దది చేసి వివాదం స ృష్టించడం అలవాటైపోయింది” అని ఆయన అన్నారు.
తనకు వచ్చిన విమర్శలతో పాటు, ‘శ్రీమాన్ శ్రీమతి’, ‘భాభీ జీ ఘర్ పర్ హై’ వంటి సీరియల్స్ చూస్తూ పెరిగిన అభిమానులు తనకు మద్దతుగా నిలిచారని తెలిపారు. “నేను నన్ను సమర్థించుకోవడం లేదు. ఇన్నేళ్లుగా నేను చేసిన పనులే నాకు రక్షణగా నిలుస్తున్నాయి” అని ఆయన స్పష్టం చేశారు.




## ట్రైలర్ టాక్: బైరాన్‌పల్లి యుద్ధంలో ఫుట్‌బాల్ ఛాంపియన్

టాలీవుడ్ లో ఇప్పుడు పిరియాడిక్ సినిమాల ట్రెండ్ నడుస్తోంది. ఆ కోవలోకే వస్తోంది వైజయంతీ మూవీస్ సమర్పణలో స్వప్న సినిమా నిర్మిస్తున్న ‘ఛాంపియన్’. ఇప్పటికే టీజర్ తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా ట్రైలర్ ను మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా గ్రాండ్ గా రిలీజ్ చేశారు. ట్రైలర్ చూస్తుంటేనే ఇదొక ఎపిక్ డ్రామా అని అర్థమైపోతోంది. రోషన్ కెరీర్ లోనే ఇది బిగ్గెస్ట్ బడ్జెట్ సినిమాగా కనిపిస్తోంది.కథ విషయానికి వస్తే 1948 నాటి హైదరాబాద్ బ్యాక్ డ్రాప్ లో సినిమాను సెట్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ సంస్థానంలో ఉన్న ఉద్రిక్త పరిస్థితులు, రజాకార్ల ఆగడాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఇందులో హీరో రోషన్ ఒక ఫుట్‌బాల్ ప్లేయర్ గా కనిపిస్తున్నాడు. లండన్ వెళ్లి వరల్డ్ ఛాంపియన్ అవ్వాలనేది అతని కల. కానీ విధి అతన్ని ఆట మైదానం నుంచి యుద్ధభూమికి ఎలా లాక్కొచ్చింది అనేది చాలా ఆసక్తికరంగా చూపించారు.విజువల్స్ పరంగా సినిమా స్ట్రాంగ్ గా ఉన్నట్లు అనిపిస్తోంది. బైరాన్‌పల్లి ఇన్సిడెంట్, ఆనాటి పల్లెటూరి వాతావరణం, రజాకార్ల దాడులు.. ప్రతీ ఫ్రేమ్ లో మేకర్స్ పెట్టిన ఖర్చు కనిపిస్తోంది. చరణ్ అన్నట్లుగానే ఇది ‘లగాన్’ సినిమాను గుర్తు చేస్తూనే, దానికి ఫుల్ యాక్షన్ జోడించినట్లుగా ఉంది. ముఖ్యంగా యుద్ధ సన్నివేశాల్లో వచ్చే బ్లాస్టింగ్స్, గన్ ఫైట్స్ గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయిహీరోగా రోషన్ మేకోవర్ కూడా కొత్తగా ఉంది. ఫస్ట్ హాఫ్ లో ఒక స్టైలిష్ ఫుట్‌బాల్ ప్లేయర్ గా, సెకండ్ హాఫ్ లో తుపాకీ పట్టిన రెబల్ గా రెండు వేరియేషన్స్ లో ఇరగదీశాడు. “ఈ ఊరుని విడవడం.. నా ప్రాణం విడిచినప్పుడే సుందరయ్య” వంటి డైలాగ్స్ సినిమాలోని ఎమోషనల్ డెప్త్ ను చూపిస్తున్నాయి. అనస్వర రాజన్ తో లవ్ ట్రాక్ కూడా చాలా ఫ్రెష్ గా, క్లాసీగా అనిపిస్తోంది.టెక్నికల్ గా సినిమా చాలా స్ట్రాంగ్ గా ఉంది. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం, మిక్కీ జే మేయర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి.

## రేసులోనే పెద్ది..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పెద్ది సినిమా 2026 మార్చి 27న రిలీజ్ లాక్ చేశారు. బుచ్చి బాబు డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్, వ ృద్ధి సినిమాస్ కలిసి నిర్మిస్తున్నారు. ఏ.ఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాలో చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుంది. ఆల్రెడీ సినిమా నుంచి రిలీజైన చికిరి సాంగ్ సెన్సేషనల్ హిట్ కాగా ఫస్ట్ షాట్ గా వచ్చిన టీజర్ పెద్ది పై హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఐతే పెద్ది సినిమా రిలీజ్ విషయంలో ఇంకా డౌట్ కొనసాగుతూనే ఉంది. ది ప్యారడైజ్, పెద్ది రెండు సినిమాలు.. చరణ్ పెద్ది సినిమాను మార్చి 27 రిలీజ్ ఫిక్స్ చేశారు. మార్చి 26న నాని ది ప్యారడైజ్ సినిమా వస్తుంది. శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో దసరా తర్వాత వస్తున్న ది ప్యారడైజ్ మీద భారీ హైప్ ఏర్పడింది. ది ప్యారడైజ్, పెద్ది రెండు సినిమాలు వెంట వెంటనే రిలీజ్ అవుతున్నాయి. రెండు సినిమాలు రెండు డిఫరెంట్ కంటెంట్ తో వస్తున్నాయి. రేసులో ఏ సినిమా కూడా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదనిపిస్తుంది. ఐతే రీసెంట్ గా పెద్ది సినిమానే మార్చి 27 నుంచి సమ్మర్ కి షిఫ్ట్ అవుతుందని టాక్ వచ్చింది. కానీ ఆ వార్తలకు మరోసారి హీరో ద్వారా చెక్ పడింది. లేటెస్ట్ గా ఛాంపియన్ సినిమా ఈవెంట్ కి వచ్చిన చరణ్ పెద్ది సినిమా మార్చి 27న వస్తుందని మరోసారి అనౌన్స్ చేశాడు. సో పెద్ది అయితే అనుకున్న డేట్ కే వచ్చేలా దాదాపు ఫిక్స్ అయినట్టే. ఇక నాని కూడా తన ప్రమోషన్స్ లో మార్చి 26 రిలీజ్ అని చెబుతున్నాడు. పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్.. పెద్ది డేట్ న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ రిలీజ్ అనుకున్నారన్న టాక్ వచ్చింది. కానీ మళ్లీ ఆ ప్రయత్నాన్ని వెనక్కి తీసుకున్నారు. పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాను సమ్మర్ కి షిఫ్ట్ చేసి పెద్దిని అనుకున్న డేట్ కే తీసుకు రావాలని ప్లాన్ చేశారు మైత్రి మూవీ మేకర్స్. సో చరణ్ అనౌన్స్ మెంట్ తో మరోసారి పెద్ది అనుకున్న డేట్ కి రావడం పక్కా అని తెలుస్తుంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613